

దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States





శ్రద్ధాంజలి

ఆత్మీయ మిత్రులు "సాక్షి" మహేష్ గారి ఆకస్మిక మరణం మమ్మల్ని తీవ్రంగా కలచివేసింది. వారి ఆత్మకు భగవంతుడు శాంతి ప్రసాదించాలని కోరుతూ..

- వీర్ల శ్రీరామ్ యాదవ్



సంపుటి : 23 | సంచిక : 183 | ది.22-9-2024 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## ప్రజల మనోభావాలు అంటే లెక్కలేకుండా గత ప్రభుత్వం వ్యవహరించింది

- శ్రీవారి లడ్డూ తయారీలో వాడే నెయ్యిలో రివర్స్ టెండర్లు ఏంటి?
- తప్పులు, పాపాలు చేసి మళ్లీ సిగ్గులేకుండా బుకాయిస్తున్నారు.
- ప్రతి మతానికి కొన్ని సాంప్రదాయాలు, కట్టుబాట్లు ఉంటాయి..వాటిని కాపాడాలి
- దేవాలయాల పవిత్రతకు, భక్తుల సెంటిమెంట్ కు అంత్యంత ప్రాధాన్యం ఇస్తాం
- పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో సిఎం చంద్రబాబు చిట్ చాట్



**అమరావతి,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** దేవాలయాల పవిత్ర, భక్తుల సెంటిమెంట్ ను కాపాడేందుకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రతి మతానికి కొన్ని సాంప్రదాయాలు, కట్టుబాట్లు ఉంటాయని....ప్రభుత్వం వాటి కాపాడాల్సిన అవసరం ఉంటుందని సిఎం అన్నారు. మంగళగిరి కేంద్ర కార్యాలయంలో సందర్శకుల నుంచి వినతులు తీసుకునేందుకు వెళ్లిన ముఖ్యమంత్రి అనంతరం అక్కడ ఉన్న మీడియా ప్రతినిధులతో కొద్ది సేపు ముచ్చటించారు. తిరుమల శ్రీవారి లడ్డూ వ్యవహారంపై తన అభిప్రాయాలు, తీసుకునే చర్యలు వివరించారు. సిఎం చంద్రబాబు మాట్లాడుతూ "గత ప్రభుత్వ హయాంలో దేవాలయాల్లో అనేక అపచారాలు జరిగాయి. రామతీర్థంలో రాములవారి విగ్రహ తల తొలిగిస్తే దిక్కులేదు....కనీసం చర్యలు తీసుకోలేదు. ఇలా ఒక్కటని కాదు...నాటి ప్రభుత్వం చెయ్యని తప్పులేదు. నాడు ప్రజల సెంటిమెంట్ తో ఆడుకున్నారు....ప్రజల మనోభావాలకు విలువ ఇవ్వలేదు. పోలవరం, అమరావతి నాశనం చేసి....ప్రశ్నించిన వారిపై ఎదురుదాడి చేసి తప్పుడు ప్రచారం చేశారు. బాబాయి హత్య విషయంలో ఎలా బుకాయించారో.. నేడు ప్రకాశం బ్యారేజ్ కు బోట్ల విషయంలోనూ అలాగే మాట్లాడుతున్నారు. వైసీపీ నాయకులు నేరాలు చేసి....ఎదురుదాడి, బుకాయింపు, ఫేక్ ప్రచారం అనే సిద్ధాంతంతో పనిచేస్తున్నారు తప్ప...బాధ్యత అనేది లేదు. అందుకే వీళ్లను కొలంబియా నేరస్తుడు, మాఫియా డాన్ పాబ్లో ఎస్కోబార్ తో పోల్చాను?" అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. "తిరుమల శ్రీవారి ప్రసాదం విషయంలో ఎన్.డి.డి.బి రిపోర్ట్ ఇస్తే దానిపై సమాధానం చెప్పకుండా... బుకాయించేవాళ్లను ఏమనాలి? రూ.320 కిలో ఆవు నెయ్యి ఎలా వస్తుంది? శ్రీవారికి నైవేద్యంగా పెట్టే లడ్డూ తయారీలో రివర్స్ టెండర్లు ఏంటి? పరమ పవిత్ర పుణ్యక్షేత్రం దగ్గర తీసుకునే నిర్ణయాల్లో ఒళ్లు దగ్గర పెట్టుకోవాలి కదా! తప్పు చేసింది కాక.....ఇది డైవర్షన్ పాలిటిక్స్ అని సిగ్గు లేకుండా ఎలా చెపుతారు? ప్రభుత్వం మారిన వెంటనే తిరుమల ప్రక్షాళన చేయాలని కొత్త ఈవోకు చెప్పాను. ఆయన అనేక చర్యలు తీసుకున్నారు. లడ్డూ నాణ్యత పెంచారు. పలు కంపెనీలను బ్లాక్ లిస్టులో పెట్టారు. లడ్డూ నాణ్యత కోసం నందిని నుంచి మళ్లీ నెయ్యి కొనుగోలు చేశారు...ఆయన ప్రక్షాళన చేశారు...కానీ ఇవన్నీ రోజూ బయటకు వచ్చి చెప్పలేదు. పని చేసుకుంటూ పోయాడు. ఇప్పుడు ఆ ఏడుకొండల వాడే నాతో లడ్డూ వ్యవహారంపై మాట్లాడించాడేమో! ఆ దేవుడు నా నోటినుంచి నిజాలు చెప్పించాడేమో....మనం నిమిత్తమాత్రులం.. దేవుడే అన్నీ చేయిస్తాడు. ఇదే అంతే అనుకుంటున్నా" అని ముఖ్యమంత్రి వివరించారు.

**"టీటీడీ విషయంలో తదుపరి ఏం చెయ్యాలి...** ఎలా చెయ్యాలి అనేది చర్చిస్తున్నాం. జీయర్లు, కంచి పీఠాధిపతులు, సనాతన ధర్మ పండితులతో చర్చించి సంప్రోక్షణ ఎలా ఉండాలో నిర్ణయిస్తాం. ఇప్పటికే ఆ దిశగా ఆలోచనలు చేస్తున్నాం. సుబ్బారెడ్డికి వాళ్లు ఎలా సర్టిఫికెట్ ఇస్తారు? తిరుమలలో ఏం సంప్రదాయాలను వీళ్లు పాటించారు.? తిరుమల సెట్ ఇంట్లో వేసుకున్నవాడిని ఏమనాలి? కేరళ గురువాయూర్ టెంపుల్ లో దర్శనానికి చొక్కా విప్పి వెళ్లాలి.....అది సాంప్రదాయం. అందరూ పాటించాలి. ప్రతి మతానికి కొన్ని ఆచారాలు, సాంప్రదాయాలు ఉన్నాయి..వాటిని ప్రతి ఒక్కరు గౌరవించాలి. శ్రీవారి లడ్డు కంటే బాగా చేయాలని చాలా మంది ప్రయత్నం చేశారు..కానీ సాధ్యం కాలేదు. వందల ఏళ్లుగా శ్రీవారి లడ్డూ అక్కడ తయారవుతోంది. ఆయోధ్యలో కూడా తిరుమల లాంటి లడ్డు తయారు చేయాలని చూశారు. ఇక్కడ నుంచి కార్మికులను తీసుకువెళ్లారు. కానీ సాధ్యం కాలేదు. ఈ విషయం నాకు అక్కడి వారే చెప్పారు. అంత మహత్యం ఉన్న ప్రసాదం అది. గతంలో వైఎస్ ఏడు కొండలు కాదు రెండు కొండలు అన్నాడు....అప్పుడు వ్యతిరేకించాం..పోరాడాం. అమరావతితో రూ.250 కోట్లతో శ్రీవారి టెంపుల్ కడదాం అనుకుంటే దాన్ని కుదించారు. వీళ్లు మళ్లీ ఇప్పుడు పెద్దపెద్ద మాటలు చెపుతున్నారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో ప్రసాదాల నాణ్యాతా పరీక్షలు, అవసరమైన సంప్రోక్షణ కార్యక్రమాలు చేపడతాం" అని ముఖ్యమంత్రి తెలిపారు. విజయవాడ సహా పలు ప్రాంతాల్లో వరద బాధితులకు వేగంగా సాయం అందేలా చూస్తున్నామని...మానవీయ కోణంలో సాయం అందిస్తున్నామని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

## వరద బాధితులకు ఈ నెల 25వ తేదీన పరిహారం అందజేత

- ఎన్యుమరేషన్ ప్రక్రియ, పరిహారం చెల్లింపుపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష



**అమరావతి,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన ప్రజలకు పరిహారం అందజేతపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. ఆయా శాఖల అధికారులతో ఎన్యుమరేషన్ ప్రక్రియ, పరిహారం చెల్లింపుపై రివ్యూ చేశారు. ఇప్పటికే ఎన్యుమరేషన్ ప్రక్రియ పూర్తి అయ్యిందని అధికారులు తెలిపారు. దీంతో ఈనెల 25వ తేదీన బాధితులకు పరిహారం అందించాలని సిఎం నిర్ణయించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వరద బాధితులకు అత్యుత్తమ పరిహారాన్ని ప్రకటించారు. విజయవాడలో వరదకు మునిగిన ఇళ్లలో గ్రౌండ్ ఫ్లోర్ వారికి రూ.25వేలు, మొదటి, ఆపై అంతస్తు వారికి రూ.10 వేల చొప్పున పరిహారం అందించనున్నారు. చనిపోయిన పశువులకు, నష్టపోయిన వ్యాపారులకు కూడా ఆర్థిక సాయం అందించనున్నారు. ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన పరిహారం అన్ని వర్గాల బాధితులకూ ఒకే సారి చెల్లించనున్నారు. ఇళ్లు మునిగిన వారితో పాటు, వాహనాలు దెబ్బతిన్న వారికి, పంటలు దెబ్బతిన్న రైతులకు పరిహారం డబ్బులు బుధవారం అకౌంట్లలో నేరుగా ప్రభుత్వం జమ చేయనుంది. నష్టపరిహారం విషయంలో తమ పేరు నమోదు కాలేదు అనే ఫిర్యాదు ఎక్కడా రాకూడదని సిఎం అధికారులకు సూచించారు. 10 వేల వాహనాలకు గాను ఇప్పటి వరకు 6 వేల వాహనాలకు బీమా సెటిల్మెంట్ పూర్తి అయినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన వాహనాలకు కూడా బీమా పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

## రానున్న ఐదేళ్లల్లో రాష్ట్రంలోని 20 లక్షలమంది యువతకు ఉద్యోగ అవకాశాలు

- సాఫ్ట్వేర్, పరిశ్రమల అభివృద్ధికి చర్యలు



**నూజివీడు/ఏలూరు,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** రాబోయే 5 సంవత్సరాలలో రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. స్థానిక 8వ వార్డులో శనివారం 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి 100 రోజుల్లో ఎన్ .డి. ఏ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను తెలియజేసి, అక్కడ ప్రజల సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, ప్రమాణస్వీకారం అయినవెంటనే 3 వేల రూపాయలు పెన్షన్ ను 4 వేల రూపాయలకు పెంచడమే కాక 3 నెలల బకాయిలను కలిపి అందించామన్నారు. పేదల ఆకలిని తీర్చేందుకు 5 రూపాయలకే నాణ్యమైన ఆహారం అందించేందుకు అన్నా క్యాంటిన్లను ప్రారంభించామన్నారు. గత ప్రభుత్వం ప్రాధమిక విద్యను నిర్లక్ష్యం చేసిందని, ఒక్క ఉపాధ్యాయుల పోస్టును కూడా భర్తీ చేయకుండా పాఠశాలలకు రంగులు వేయడానికే ప్రాధాన్యతను ఇచ్చిందన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేసినవెంటనే 16 వేల 700 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ ని ప్రకటించారని, వచ్చే విద్యా సంవత్సరంలో పాఠశాలలు ప్రారంభించేనాటికి కొత్తగా నియామకం చేసిన ఉపాధ్యాయులు బాధ్యతలు చేపడతారన్నారు. దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలెండర్ల పంపిణీ చేస్తామని, మహిళలకు త్వరలో ఉచిత బస్సు ప్రయాణం పథకంను అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వం సాగునీటి శాఖను, లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పరిశ్రమల ఏర్పాటును నిర్లక్ష్యం చేసిన కారణంగా అభివృద్ధి కుంటుపడిందని, సరైన రోడ్ల సౌకర్యాలు లేని కారణంగా ఎంతోమంది పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు ఏర్పాటుచేసేందుకు ముందుకు రాలేదన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని పట్టాలెక్కించడానికి విజన్ గల నాయకుడు నారా చంద్రబాబునాయుడు ఒక్కడే అని నమ్మి ప్రజలు రికార్డు స్థాయిలో సీట్లు అందించారన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పెట్టేందుకు ముఖ్యమంత్రి కృషిచేస్తున్నారని, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో రానున్న ఐదేళ్లల్లో 20 లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రణాళిక ప్రకారం ముందుకు వెళుతున్నారన్నారు. పరిశ్రమల స్థాపనకు పలు ప్రోత్సాహకాలు అందించి పారిశ్రామికాభివృద్ధికి చర్యలు చేపట్టామని, వీటి ద్వారా రాష్ట్రంలోని యువతకు ఉద్యోగ అవకాశాలు కలుగుతాయన్నారు. సాఫ్ట్వేర్ రంగాన్ని రాష్ట్రంలో అభివృద్ధిలోకి తీసుకువచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ట్రిబుల్ ఐటీ లో ఇంక్యూబెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇటీవల వచ్చిన వరదల సమయంలో ప్రతిపక్ష నాయకుడు కేవలం విమర్శలకు పరిమితమైతే, 70 ఏళ్ల వయస్సులో కూడా బురదలో కూడా ముంపు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ట్రాక్టర్లు, ప్రొక్లైనర్ల ఎక్కి ప్రజలకు సహాయ కార్యక్రమాలను అందించి విపత్తు కాలంలో ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్న భరోసాను ప్రజల్లో ముఖ్యమంత్రి కల్పించారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించామని మంత్రి చెప్పారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి పార్థసారథి తెలియజేసారు. ఈ సందర్భంగా తనను కలిసి సమస్యలను తెలిపిన ప్రజలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ 8వ వార్డులో ప్రజల ఉపయోగార్థం కమ్యూనిటీ హాలులో నిర్మిస్తానని, అర్హులైన ప్రతీ కుటుంబానికి పక్కా గృహం మంజూరు చేస్తానని, నూజివీడు పట్టణంలో ఎక్కడా త్రాగునీరు సమస్య లేకుండా చూస్తానని, అవసరమైన ప్రదేశాలలో బోర్లు ఏర్పాటు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. నూజివీడు మార్కెట్ యార్డ్ ను 2 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తానని, యార్డు లో వాణిజ్య కార్యకలాపాల ద్వారా మరింత మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాడు వీలు అవుతుందన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ రామిశెట్టి త్రివేణి దుర్గ, మునిసిపల్ కమీషనర్ ఆర్. వెంకట్రామిరెడ్డి, డీఈ లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, ప్రముఖులు బర్మా ఫణిబాబు, కాపా శ్రీనివాసరావు , తలపంటి రాజశేఖర్, చెరుకూరి దుర్గాప్రసాద్, మున్సిపల్ అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సామాన్య ప్రజలు సంతోషపడేలా పని చేయాలి

- రెవెన్యూ వ్యవస్థలో మార్పు రావాలి
- ప్రభుత్వ భూములను పరిరక్షించాలి
- ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారి
- రెవెన్యూ సంఘాల సమావేశంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** ప్రజాపాలనలో ప్రజలు కేంద్ర బిందువుగా తమ ప్రభుత్వ నిర్ణయాలు, ఆలోచనలు ఉంటాయని వాటిని దృష్టిలో పెట్టుకుని సామాన్య ప్రజలు సంతోషపడేలా రెవెన్యూ శాఖలోని అధికారులు, సిబ్బంది సమిష్టిగా చిత్తశుద్ధితో పని చేయాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రెవెన్యూ శాఖలోని ఐదు సంఘాలతో శనివారం నాడు సచివాలయంలో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "మీ పని తీరు మరింత మెరుగుపడాలి. గతంలో పని చేసిన విధానం వేరు, ఇప్పుడు వేరు. ఏమైనా ఉంటే పాత వాసనలు పక్కకు పెట్టండి. నిజాయితీ, నిబద్ధతతో పారదర్శకంగా పనిచేయండి. రెవెన్యూ యంత్రాంగం పాజిటివ్ దృక్పథంతో పని చేస్తూ ప్రజల్లో ఒక నమ్మకాన్ని కల్పించాలి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి. మాది ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం. ఎవరిమీద వ్యక్తిగత కోపాలు లేవు. మా తపన అంతా ఈ పేద ప్రజానీకానికి మేలు చేయాలన్నదే. రాబోయే రోజుల్లో రెవెన్యూ వ్యవస్థలో స్పష్టమైన మార్పు కనిపించాలి. ప్రభుత్వానికి రావలసిన ప్రతి రూపాయి రావాల్సిందే, ప్రతి అంగుళం రావాల్సిందే, గజం భూమి కూడా కబ్జాకు గురి కావొద్దు. ప్రభుత్వ భూములను కాపాడే విషయంలో ఏ మాత్రం రాజీ పడకుండా న్యాయపరంగా గట్టిగా వ్యవహరించాలి. ఈ విషయంలో సరైన సూచనలు, సలహాలు ఇవ్వడానికి వీలుగా సచివాలయంలోని రెవెన్యూ ముఖ్య కార్యదర్శి కార్యాలయంలో ప్రత్యేకంగా లీగల్ సెల్ ను ఏర్పాటు చేస్తాం. గత ప్రభుత్వం తగిన ప్రత్యామ్నాయాలు సూచించకుండా వీఆర్ఓ, వీఏఓ వ్యవస్థను రద్దు చేయడం వల్ల, గ్రామీణ ప్రాంతాలలో రెవెన్యూ వ్యవస్థ లేకుండా పోయిందని, ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారి ఉండేలా రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తాం. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ పాల్గొన్నారు. తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ వి. లచ్చి రెడ్డి, ట్రెసా అధ్యక్షులు వంగా రవీందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కే. చంద్ర మోహన్, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్, తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాములు తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో బదిలీలు అయిన తహసీల్దార్లను పాత స్థానంలోనే కొనసాగించాలని అలాగే ఎమ్మార్వో, ఆర్డీవో పదోన్నతులు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పదోన్నతులు, తహసీల్దార్ల ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత భవనాలు, వాహనాల అద్దె బకాయిలు తదితర అంశాలను ఆయా సంఘాల ప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన రెవెన్యూ చట్టం ముసాయిదాను స్వాగతించారు. అలాగే ఎస్. సి .ఎస్.కోటా కింద 13 సంవత్సరాల పైబడి సర్వీస్ పూర్తి చేసుకున్న డిప్యూటీ కలెక్టర్లకు ఐ.ఏ.ఎస్.క్యాడర్ల కన్ఫర్మేషన్ పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్థికేతర సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ నెల 29వ తేదిన రాష్ట్రంలో ఉన్న ఎమ్మార్వో స్థాయి అధికారులతో, అక్టోబర్ 6వ తేదీన ఆర్డీవోలు, అదనపు కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లతో సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు.

## తిరుమల లడ్డూకు మళ్లీ నందిని సువాసన : కిలో నెయ్యి రూ.478





**తిరుమల,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** పవిత్రమైన తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై లడ్డూ తయారీలో నందిని నెయ్యినే వినియోగించాలని నిర్ణయించారు. గత 20 ఏళ్లుగా నెయ్యి సరఫరా చేస్తున్న నందిని సంస్థ 2022-23లో ధరల సమస్యతో తిరుపతికి నెయ్యి సరఫరా నిలిపివేసింది. తాజాగా టీటీడీ నందిని సంస్థకు నెయ్యి సరఫరా చేయాలని సప్లై ఆర్డర్ ఇచ్చింది. ఫలితంగా తిరుమల లడ్డూలో నందిని నెయ్యి సువాసన రానుంది. తిరుపతి లడ్డూ తయారీలో జంతువుల కొవ్వును వినియోగిస్తున్నారనే ఆరోపణ పెద్ద సంచలనం సృష్టించింది. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో తిరుపతి లడ్డూ కల్తీ ఆరోపణలు దేశవ్యాప్తంగా సంచలనంగా మారాయి. ఈ వివాదానికి ముందు తిరుపతి లడ్డూకు 20 ఏళ్లుగా స్వచ్ఛమైన నందిని నెయ్యి వాడేవారు. కానీ 2023లో ధరల సమస్యను కారణంగా చూపుతూ నందిని నెయ్యి సరఫరాను నిలిపివేశారు. తాజా వివాదంతో తిరుమలకు స్వచ్ఛమైన నందిని నెయ్యిని మాత్రమే వాడాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది.

**తిరుపతి లడ్డూకి నందిని నెయ్యి :** తిరుపతి లడ్డూ తయారీలో కర్ణాటకకు చెందిన స్వచ్ఛమైన నందిని నెయ్యి గత 20 ఏళ్లుగా వినియోగిస్తున్నారు. అయితే 2022-23లో ధర ఎక్కువగా ఉందనే కారణంతో తిరుపతికి నందిని నెయ్యి సరఫరా నిలిచిపోయింది. టీటీడీకి 2013-14 నుంచి 2021-22 వరకు 5 వేల టన్నుల నెయ్యిని కేఎంఎఫ్ సరఫరా చేసింది. 2022-23లో కేఎంఎఫ్ నెయ్యిని సరఫరా చేయలేదు. అధిక ధర ఉందనే కారణంగా చూపుతూ గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం నందిని నెయ్యి టెండర్?ని తిరస్కరించింది. కిలో నందిని నెయ్యి రూ.478: తాజా వివాదం నేపథ్యంలో 2024-25 సంవత్సరంలో తిరుమల తిరుపతి దేవస్థానానికి 350 మెట్రిక్ టన్నుల నందిని నెయ్యిని సరఫరా చేయాలని ఆర్డర్ ఇచ్చారు. కిలో నందిని నెయ్యిని 478 రూపాయల చొప్పున టీటీడీ కె.ఎం.ఎఫ్.నుంచి నందిని నెయ్యిని కొనుగోలు చేస్తుంది. దీంతో ఇప్పుడు మళ్లీ తిరుమల లడ్డూకి నందిని నెయ్యి సువాసనలు కలవనున్నాయి.

**నందిని నెయ్యి సరఫరా వివరాలు..** 2013-14 నుంచి 2021-22 వరకు, కేఎంఎఫ్ టీటీడీకి 5 వేల టన్నుల నెయ్యిని సరఫరా చేసింది. కేఎంఎఫ్ అందించిన సమాచారం ప్రకారం 2014-15లో టీటీడీకి 200 మెట్రిక్ టన్నుల నందిని నెయ్యి సరఫరా అయింది. అప్పట్లో నెయ్యి కిలో ధర రూ.306గా నిర్ణయించారు. 2015-16లో కిలో రూ.306 చొప్పున 709 మెట్రిక్ టన్నుల నెయ్యి సరఫరా చేశారు. 2016-18లో తిరుపతికి నందిని నెయ్యి సరఫరా నిలిచిపోయింది. 2018-19లో 85 మెట్రిక్ టన్నుల నందిని నెయ్యి సరఫరా చేశారు. ఈ సమయంలో నెయ్యి కిలో ధర రూ.324గా నిర్ణయించారు. 2019-20లో 1408 మెట్రిక్ టన్నుల నెయ్యిని కిలో రూ.368కి సరఫరా చేశారు. 2020-21లో నెయ్యి సరఫరా నిలిచిపోయింది. 2021-22లో 345 మెట్రిక్ టన్నుల నెయ్యిని కిలో రూ.392కి సరఫరా చేశారు. అప్పటి నుంచి నెయ్యి కొనుగోలు నిలిచిపోయింది: 2022-23 టీటీడీ టెండర్‌లో కేఎంఎఫ్ కిలో నెయ్యి ధర రూ.450గా నిర్ణయించి టెండర్? వేశారు. టెండర్‌లో, ఇతర కంపెనీలు కె .ఏం.ఎఫ్.కంటే తక్కువ బిడ్ చేశాయి. దీంతో నందిని నెయ్యి బదులు టీటీడీ తక్కువ ధర వేసిన మరో కంపెనీ నుంచి నెయ్యిని కొనుగోలు చేసింది. దీంతో 2023 నుంచి కేఎంఎఫ్ నుంచి నందిని నెయ్యి కొనుగోలును టీటీడీ నిలిపివేసింది. ఇప్పుడు 350 మెట్రిక్ టన్నుల నందిని నెయ్యి కోసం ఆర్డర్ 2024-25 సంవత్సరంలో తిరుమల తిరుపతి దేవస్థానం టెండర్ ద్వారా 350 మెట్రిక్ టన్నుల నందిని నెయ్యిని సరఫరా చేయాలని డిమాండ్ చేసింది. దీంతో ఇప్పుడు మళ్లీ తిరుమల లడ్డూకు నందిని నెయ్యి సరఫరా కానుంది.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదివారం నుంచి 11 రోజులపాటు ప్రాయశ్చిత్త దీక్ష



**విజయవాడ,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** తిరుమల లడ్డు ప్రసాదం గత పాలకుల వికృత పోకడల ఫలితంగా అపవిత్రమైందని తెలిసి తీవ్ర వేదనకు గురయ్యాను అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. ప్రజా క్షేమాన్ని కాంక్షించి పోరాటంలో ఉన్న నాకు ఇటువంటి క్లేశం ఆదిలోనే నా దృష్టికి రాకపోవడం బాధించిందన్నారు. కలియుగ దైవమైన బాలాజీకి జరిగిన ఈ ఘోర అపచారానికి సనాతన ధర్మాన్ని నమ్మే ప్రతి ఒక్కరూ ప్రాయశ్చిత్తం చేసుకోవలసిందే అన్నారు. అందులో భాగంగా నేను ప్రాయశ్చిత్త దీక్ష చేయాలని సంకల్పించాను అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెల్లడించారు. 22 సెప్టెంబర్ 2024 ఆదివారం ఉదయం గుంటూరు జిల్లా నంబూరులోని శ్రీ దశావతార వేంకటేశ్వర స్వామి ఆలయంలో పవన్ కళ్యాణ్ దీక్ష చేపడతారు. 11 రోజులపాటు దీక్ష కొనసాగించి అనంతరం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుంటారు. 'దేవదేవా... నీ పట్ల గత పాలకులు చేసిన పాపాలను ప్రక్షాళన చేసే శక్తిని ఇవ్వమ'ని వేడుకుంటారు.

## 26న జనసేనలో చేరనున్న వైసీపీ మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు




**విజయవాడ,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** జనసేన పార్టీలో చేరేందుకు వైసీపీ మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు సన్నద్ధమయ్యారు. ప్రకాశం జిల్లాకు చెందిన సీనియర్ వైసీపీ నేత, మాజీ మంత్రి శ బాలినేని శ్రీనివాస రెడ్డి, పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య, జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను జనసేనలో చేరనున్నారు. ఈ నెల 26న మంగళగిరిలో నిర్వహించే కార్యక్రమంలో వీరు జనసేనలో చేరుతారు. ఇప్పటికే వీరు ముగ్గురూ వేర్వేరుగా పవన్ కళ్యాణ్ తో సమావేశమయ్యారు. పార్టీలో చేరికపై చర్చించారు. అదే రోజు విజయనగరం జిల్లాకు చెందిన వైసీపీ నేతలు అవనపు విక్రమ్, డా.అవనపు భావన జనసేనలో చేరతారు. వైసీపీ యూత్ జోనల్ ఇంఛార్జ్ గా అవనపు విక్రమ్ ఉన్నారు. డా. భావన విజయనగరం, పార్వతీపురం జిల్లాల డి.సి.ఎం.ఎస్. చైర్ పర్సన్ గా ఉన్నారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, ప్రకాశం జిల్లాకు చెందిన డా.యాదాల అశోక్ బాబు, నాగులుప్పలపాడు జడ్.పి.టి.సి. డా.యాదాల రత్నభారతి పార్టీలో చేరనున్నారు. విజయవాడ, గుంటూరు, తిరుపతి నగర పాలక సంస్థల నుంచి పలువురు కార్పొరేటర్లు జనసేన కండువా వేసుకొంటారు. శనివారం మధ్యాహ్నం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పవన్ కళ్యాణ్ తో కిలారి రోశయ్య, కంది రవిశంకర్ సమావేశమయ్యారు. ఆనంతరం సామినేని

# చెన్నూరులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



**పెడన,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** నియోజకవర్గం లోని పెడన మండలం చెన్నూరు గ్రామంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా "ఇది మంచి ప్రభుత్వం" అనే కార్యక్రమంలోస్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు. పాల్గొని ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఈ 100 రోజుల్లో ప్రజలకు చేసిన మంచి పనులు పథకాలు అన్న క్యాంటీన్లు పలు అభివృద్ధి కార్యక్రమాల గురించినాయకులు వివరించారు. అనంతరం జిల్లా పరిషత్ హై స్కూల్ లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మహాకూటమి నాయకులు యర్రంశెట్టి దేవేందర్ ప్రసాద్ పంద్రాజు హరిబాబు పంద్రాజు లక్ష్మణ గాజుల సిద్ధార్థ పుల్లేటి దుర్గారావు హై స్కూలు ప్రధానోపాధ్యాయురాలు సిద్ధినేని సౌజన్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## దాచేపల్లి పట్టణంలో అనారోగ్యంతో మరణించిన సీనియర్ జర్నలిస్ట్, పద్మాలయ స్టూడియో అధినేత కూరాకుల ప్రదీప్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన శాసనమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి

–దాచేపల్లి,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :



# ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభల కరపత్రం ఆవిష్కరించిన సి. ఐ.



**రాజాం,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** శనివారం రాజాం నియోజకవర్గం స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఏ.ఐ.ఎస్.ఎఫ్.రాష్ట్ర మహాసభల కరపత్రాలను రాజాం రూరల్ సీఐ హెచ్.ఉపేంద్రరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ ఉపేంద్ర మాట్లాడుతూ విద్యలనగరంగా పేరుగాంచిన విజయనగరం జిల్లాలో ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలను నిర్వహించడం విశేషం అని అన్నారు.అనంతరం ఏ.ఐ.ఎస్.ఎఫ్.రాష్ట్ర మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు.రాజాం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉల్లాకుల నీలకంఠేశ్వరరావు మాట్లాడుతూ దేశ స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని,ఇటువంటి ఉజ్వల చరిత్ర కలిగిన ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలను విజయనగరంలో నిర్వహించడం గర్వకారణమని,విద్యార్థులు విద్యావేత్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ మహాసభను జయప్రదం చేయాలని ఆయన అన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పి.గౌరీ శంకర్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో విద్యా వ్యతిరేక విధానాల పైన పోరాటం చేస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని,దేశ చరిత్రలోనే అశేష త్యాగాలతో పోరాటంలో పాల్గొన్న విద్యార్థి సంఘం అని , ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో సమస్యలు పరిష్కారం చేయాలని అనేక పోరాటాల్లో ఏఐఎస్ఎఫ్ ముందు ఉంది అని ,ఈ తరుణంలో విజయనగరంలో జరుగుతున్న 49వ రాష్ట్ర మహాసభ జయప్రదంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాజాం నియోజకవర్గ కార్యదర్శి బి దుర్గాప్రసాద్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ కొల్లూరి చిన్నాకు మరో అరుదైన గౌరవం

- దేస్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్
- (యు ఎస్ ఎ ) వారిచే గౌరవ డాక్టరేట్ అవార్డు కు ఎంపిక



**పెడన,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు కొల్లూరి చారిటబుల్ ట్రస్ట్ (కెసిటి) వ్యవస్థాపకులు పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుడా. కొల్లూరి చిన్నా కు మరో అరుదైన గౌరవం దక్కింది దేస్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్ (యూఎస్ఏ) వారిచే గౌరవ డాక్టరేట్ అవార్డు కు ఎంపికయ్యారు. ఈ అవార్డును సెప్టెంబర్ 29న ఆదివారం విశాఖపట్నం జిల్లా పౌర గ్రంథాలయంలో దేస్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ వారు నిర్వహించనున్న అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో డా. కొల్లూరి చిన్నా గౌరవ డాక్టరేట్ అవార్డును అందుకోనున్నారు. గత నాలుగు దశాబ్దాలు పైగా పెడన పట్టణ మరియు పరిసర ప్రాంత పేద ప్రజలకు తన సొంత నిధులతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను దేస్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అవార్డుల ప్రధాన కమిటీ వారు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ, కృష్ణా జిల్లా ఆర్యవైశ్య సంఘం. పెడన మండల ఆర్యవైశ్య సంఘం పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం వాసవి క్లబ్, శ్రీ వాసవి మహిళా మండలి పెడన మండల హోల్ సేల్ అండ్ రిటైల్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులతో పాటు పట్టణ పుర ప్రముఖులు పలువురు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి చిన్నా కు అభినందనలు తెలియజేశారు.

# ఎంఎస్ఎన్ డిగ్రీ కళాశాల 1975-78 బికాం పట్టభద్రుల అపూర్వ సమ్మేళనం



**కాకినాడ,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** మల్లాడి సత్య లింగ నాయకర్ డిగ్రీ కళాశాలలో 1975- 78 సంవత్సరంలో బికాం పట్ట భద్రుల పూర్వ విద్యార్థులు నాలుగున్నర దశాబ్దాల తరువాత కాకినాడ కాస్మోపాలిటన్ క్లబ్ లో శనివారం ఎంతో ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.ఈసందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ వయస్సు రీత్యా వృద్ధులైన మానసిక యువకుల్లా ఎంతో ఆనందంగా ఆనాటి మధురానుభూతులు గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తామంతా విద్యనభ్యసించి ఎంతో ఉన్నత స్థితికి చేర్చిన చార్టీస్ కళాశాలకు చెందిన వందలాది ఎకరాల భూమి నేడు కొందరి కభంద హస్తాలలో చిక్కుకుందని దీంతో చారిటీస్ ఆదాయానికి గండిపడి శిథిలావస్థకు చేరుకోవడం ఆవేదనకు గురిచేస్తోంది అని అన్నారు.ఏళ్ళ తరబడి అనేక వందల ఎకరాలు అతి తక్కువ లీజుకు తీసుకుని లీజు దారులు కోటీశ్వరులుగాను ,వేదిక మంది నిరుపేద విద్యార్థులకు విద్య,భోజన వసతి కల్పించిన దాత ఆశయం నీరు కారుతుందన్నారు.ఇకనైనా స్థానిక ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని సత్య లింగ నాయకర్ ఆశయాలు,కలల సాకారానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ గోపాల్, తెలగ రెడ్డి సత్యానందం,కంది కొండ సత్యనారాయణ, చక్రధర్ రావు,చిక్కం పల్లం రాజు,జిఎల్ఎన్ శర్మ, నాగేశ్వరరావు, డి.నరసింహరావు, సోమయాజులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ముగ్గురు అరెస్టు

- ఇరువురి కోసం గాలింపు
- త్రీటౌన్ సీఐ సత్యనారాయణ వెల్లడి



**కాకినాడ,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** కాకినాడ నగరం బాలాజీ చెరువు సెంటర్లో ఈనెల 15వ తేదీన జరిగిన హత్య కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసామని వీటిలో భాగస్వామ్యం ఉన్న మరో ఇద్దరి కోసం గాలిస్తున్నట్లు కాకినాడ త్రీ టౌన్ సిఐ కెవిఎస్ సత్యనారాయణ తెలిపారు. ఆయన త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం హత్య కేసుకు సంబంధించి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ అయినవిల్లి మండలం వీరవల్లిపాలెం గ్రామానికి చెందిన మృతుడు ముద్రగడ ఈశ్వర దుర్గాప్రసాద్ సామర్లకోట మండలం జి మేడపాడు గ్రామానికి చెందిన కత్తుల దుర్గ అనే ఆమెతో నాలుగేళ్ల నుండి వివాహేతర సంబంధం జరుపుతున్నాడని సుమారు 45 రోజుల క్రితం కాకినాడ అర్బన్ ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా ఉన్న ఇంట్లోకి అద్దెకు దిగినట్లు చెప్పారు. కత్తుల దుర్గతో పాటు తనకు తెలిసిన కొంతమంది మహిళలను తీసుకువచ్చి వ్యభిచారం చేయించేదని ఈ మధ్యకాలంలో మృతుడు దుర్గాప్రసాద్ అవసరాలకు సరిపడా డబ్బులు ఇవ్వడం లేదని గొడవ పడేవారన్నారు. అంతేగాక వ్యభిచారం చేస్తున్న విషయాన్ని దుర్గ భర్తకు చెప్తానని దుర్గ ప్రసాద్ బెదిరించేవాడని సత్యనారాయణ తెలిపారు. ఈ విషయంపై ఈనెల 14వ తేదీన మధ్యాహ్నం సమయంలో మృతుడు దుర్గాప్రసాద్ కత్తుల దుర్గకు గొడవ జరిగిందని ఈ విషయాన్ని వరుసకు తమ్ముడయ్యే సామర్లకోట బ్రౌన్ పేటకు చెందిన కాకర నాగేశ్వరరావు ఫోన్ ద్వారా తెలిపిందన్నారు. నాగేశ్వరరావు అతను స్నేహితుడు పార్ల రాంబాబులు కలిసి మృతుడు ఈశ్వర్ దుర్గాప్రసాద్, దుర్గ ఉంటున్న ఇంటికి వచ్చి అతని చంపాలనే ఉద్దేశంతో అప్పటికే ఆ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న మరో ఆడ, మగ వ్యక్తులు సహాయంతో ఈశ్వర్ దుర్గాప్రసాద్ కాళ్లు చేతులను కట్టేసి ఈ ఐదుగురు ముద్దాయిలు సీలింగ్ ఫ్యాన్ హెడ్, కర్టెన్ రాడ్లు, సైకిల్ పెడల్ రాడ్, ఫ్యాన్ రాడ్లతో మృతుడు ఈశ్వర దుర్గాప్రసాద్ మొహం, కాళ్లు, చేతుల మీద కొట్టడంతో ఆయన చనిపోతారన్నారు. అతని మృతదేహాన్ని ఇంటి వెనుక బాత్రూం వద్ద పడేసి అక్కడి నుంచి వారు పరార్ అయ్యారని చెప్పారు. ఈ కేసుపై పోలీసు మూడు బృందాలుగా ఏర్పడి శుక్రవారం కాకినాడ మెక్లారిన్ స్కూల్ దగ్గర స్కూల్ బిల్డింగ్లో ముద్దాయిలైన కత్తుల దుర్గ, కాకర నాగేశ్వరరావు, పార్ల రాంబాబులను అరెస్టు చేశామని చెప్పారు. మరో ఇద్దరు నిందితుల గురించి బృందంగా గాలిస్తున్నామన్నారు. ఈ అరెస్ట్ విషయంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై ఎం సాగర్ బాబు, వన్ టౌన్ ఎస్సై పివిసీ స్వామి నాయుడు, ఇతర పోలీసు సిబ్బందిని కాకినాడ డిఎస్పి రఘువీర్ విష్ణు అభినందించారని తెలిపారు. ముద్దాయిలను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా కోర్టు రిమాండ్ విధించినట్లు సిఐ పేర్కొన్నారు.

# అటకెక్కిన "ఆడుదాం ఆంధ్ర" కిట్ మెటీరియల్



**విస్సన్నపేట,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** విద్యార్థుల దేహదారుఢ్యాన్ని పెంపొందించేందుకు ప్రతి గ్రామంలో బాల్యం నుండే క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు గత ప్రభుత్వంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి పలు రకాల ఆట వస్తువులు వేలాది రూపాయల ఖర్చుతో సచివాలయాలకు అందించడం జరిగింది. నాటి వైసిపి పాలన ముగిసి కూటమి పాలన రావడంతో ఆడుదాం ఆంధ్ర కిట్ మెటీరియల్ అటకెక్కినట్టు తెలుస్తోంది. సచివాలయాల పరిధిలో జన సాంద్రతను బట్టి క్రికెట్ వాలీబాల్ షటిల్ బ్యాట్మెంటన్ తదితర కిట్లను రెండు చెట్లు చొప్పున ఇచ్చినట్టుగా సమాచారం అందుతోంది. ఆనాటి నుండి ఈనాటి వరకు గ్రామ సెక్రటరీల ఆధ్వర్యంలో స్టోర్ రూమ్ లలో నిద్రావస్థలో నిరుపయోగంగా ఉన్న వాటిని పై కవర్లు తొలగించి ప్రభుత్వ పాఠశాలలకు అందించితే ఉపయోగకరంగా ఉంటాయని సర్వత్రా విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఇండియన్ కోస్టు గార్డు ఆధ్వర్యంలో ఘనంగా ఇంటర్నేషనల్ కోస్టల్ క్లీనప్ కార్యక్రమం









**కాకినాడ,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** కాకినాడ ఇండియన్ కోస్టు గార్డు ఆధ్వర్యంలో కాకినాడ ఎన్టీఆర్ బీచ్ నందు ఇంటర్నేషనల్ కోస్టల్ క్లీనప్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఓ ఎన్ జి సి, రిలయన్స్, ఈకో లాస్టిక్,ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు,రోటరీ క్లబ్ కాకినాడ, ఆదాని జెమిని కోరమాండల్,సిపోర్టు కాకినాడ, సూర్యరావుపేట గ్రామపంచాయతీ ఉద్యోగులు, కాకినాడ మున్సిపల్ ఉద్యోగులు,వేదాంత కంపెనీ, కోస్టల్ పోలీసు వారు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఓఎన్ జీసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రత్నాష్ కుమార్ వివిధ కంపెనీల ప్రతినిధులు ఉద్యోగులచే ప్లాస్టిక్ వాడకానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కోస్టు గార్డు స్టేషన్ కమాండర్ కమాండెంట్ రాజేంద్ర కుమార్,కనకలత బరువా షిప్ కమాండింగ్ ఆఫీసర్ కమాండెంట్ ( జూనియర్ గ్రేడ్) ఆర్ఎస్ఎస్ బీశెట్టి, కాకినాడ సీ పోర్టు సీఈవో మురళీధర్,రిలయన్స్ నుండి లంక మురళి పాల్గొన్న ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఎన్టీఆర్ బీచ్ ను పరిశుభ్రం చేశారు.

# రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు కట్టుబడి ఉన్నారు.. "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాల్లో ఎమ్మెల్యే సౌమ్య



**వీరులపాడు,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** వీరులపాడు మండల పరిధిలోని చెన్నారావు పాలెం గ్రామంలో "ఇది మంచి ప్రభుత్వం "కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు డీఎస్సీ పై మొదటి సంతకం చేశారని తెలిపారు.గత ప్రభుత్వం అన్నా క్యాంటీన్ మూసి వేసిందని కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే తిరిగి అన్నా క్యాంటీన్ పున ప్రారంభించిందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు.రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు నాయుడు కట్టిబడి ఉన్నారని తెలిపారు. అభివృద్ధి పథంలో నడిపేందుకు సీఎం నారా చంద్రబాబు నాయుడుకృషి చేస్తున్నారని,ప్రజలకు కూటమి ప్రభుత్వం మీదఉన్న విశ్వాసాన్ని, నమ్మకాన్ని ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం వచ్చిన వెంటనే పెన్షన్ 3000 నుండి 4000 రూపాయలు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వం చేసి చూపిందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు.అనంతరం ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం వాల్ పోస్టర్ను ప్రజలకు అందించారు. అనంతరం గ్రామస్తుల కోరిక మేరకు మొన్న కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్న ఏనుగు గడ్డ వాగు పరిసరాలను పరిశీలించి తక్షణమే వాగుకు పడిన గండిని పూడ్చివేయాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఎమ్మార్వో రాజకిషోర్, ఎండిఓ అరుంధతి దేవి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొండ్రగుంట శ్రీనివాస్ కుమార్, సీనియర్ నాయకులు దాములూరు మధుసూదన్ రావు, కోడెల కుటుంబరావు, య ర్రగుంట కృష్ణారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మల్లెల గురవయ్య,గురజాల అజయ్ కుమార్,కడియాల నరసింహారావు, కాపా రాంబాబు, తమ్మిశెట్టి వీరబాబు, గువ్వల సత్యనారాయణ, మద్దినేని లక్ష్మణరావు, పసుపులేటి పుల్లారావు, చల్లా శ్రీనివాసరావు, ఇలా సాగరపు మల్లికార్జున్ రావు, స్పెషల్ ఆఫీసర్.సుభాని, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నృత్యం శారీరక,మానసిక శ్రేయస్సుకు దోహదం:డా అడ్డాల



**కాకినాడ,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** నాగమల్లి తోట వద్ద ఉన్న శ్రీసత్య దంత వైద్యశాలలో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యంలో జాతీయ నృత్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ నాట్య గురువు కళ్యాణి తేజేశ్వరరావును ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ"మన భారతీయ సంప్రదాయంలో శాస్త్రీయ నృత్యం చాలా ముఖ్య భూమిక పోషిస్తున్నదని, తల్లిదండ్రులందరూ తమ పిల్లలకు బాల్యం నుంచే శాస్త్రీయ సంగీతం,నృత్యం నేర్పించటం వలన వారు మానసికంగా శారీరకంగా దృఢంగా తయారవుతారని అన్నారు. రాష్ట్ర ఐడిఎ కన్వీనర్ డా.అడ్డాల మాట్లాడుతూ" నృత్యం సరిహద్దులు,సంస్కృతులు, భాషలకు అతీతం అని,. ఇది భావోద్వేగాలు,సంప్రదాయాల వ్యక్తీకరణకు రూపం అని,ఇది అన్ని వర్గాల ప్రజలను కలిపే వారధిగా పనిచేస్తుందని అన్నారు.మన కట్టుబాట్లు, మన సంస్కృతులను పిల్లలకు చిన్నతనం నుంచే నేర్పించినట్లయితే వారు భవిష్యత్తుకి బంగారు బాట వేసిన వాళ్ళమవుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాకినాడ ఐడిఎ అధ్యక్షుడు డా.నాగేంద్ర, డా. పద్మావతి, డా. చైతన్య భవాని తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి అభిమాని లాజర్ ను పరామర్శించిన ఎంపీపీ దంపతులు



**విస్సన్నపేట,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు వైసిపి అభిమాని గొర్రె లాజర్ విజయ వాడ ఆసుపత్రి నందు వైద్య చికిత్స పొందుతూ ఉండటంతో ఎంపీపీ పీఎం వనజాక్షి రాజేష్ దంపతులు పరామర్శించారు. రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలకు గతంలో వలె సలహా సంప్రదింపులు అవసరమని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆ దేవుని కోరుకుంటున్నామన్నారు.

# స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెలక్షన్..



**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ది. 24.9.24 మంగళవారం(బాలురకు) ది 25.9.24(బాలికలు) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాపులపాడు యందు ఈ క్రింది పేర్కొనబడిన ఆటలు మండల స్థాయి సెలక్షన్స్ జరుగునని మండల విద్యాశాఖాధికారి -2 సురేష్ కుమార్ తెలిపారు. 1.కబడ్డీ,2. ఖో ఖో 3.వాలీబాల్,4. బ్యాట్మెంటన్,5 యోగ,6 అథ్లెటిక్స్,7.చెస్. విద్యార్థుల పేర్లు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరావు కి పంపవలసినదిగా మండల కోఆర్డినేటర్ సెలక్షన్స్, పిడి శ్రీ పామర్తి వెంకటేశ్వరరావు తెలిపారు. ఇతర పాఠశాలల PD&PET లు రామచంద్రుడు, సుబ్బారావు, లక్ష్మణరావు, రాజేష్, సాయి, బలరాం లు పాల్గొన్నారు.

# నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ మెటీరియల్స్ ను పంపిణి చేసిన డాక్టర్ పిచ్చయ్య



**గిద్దలూరు,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** పట్టుదలతో చదివితే పోటీ పరీక్షల్లో విజయం సాధించవచ్చని యశ్వంత్ ఎద్యుకేషన్ సొసైటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య తెలిపారు. గిద్దలూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లిలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డాక్టర్ మొర్రి పిచ్చయ్య తన వార్షిక వేతనంలో 20 శాతం డబ్బులను ఖర్చు చేస్తు పాఠశాల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు. దీంట్లో భాగంగానే గిద్దలూరు నియోజకవర్గంలోని మండల ప్రాథమికోన్నత పాఠశాల–గిద్దలూరు, మండల ప్రాథమికోన్నత పాఠశాల– అంబవరము , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల( బాలురు)– బేస్తవారిపేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల( బాలికలు)– బేస్తవారిపేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల– ముండ్లపాడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల– కృష్ణంశెట్టి పల్లె, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల–అనుముల వీడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల– యడవల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొదిలికొండ పల్లెలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష వ్రాయుటకు అవసరమైన స్టడీ మెటీరియల్స్ ను శనివారం నాడు అందజేశారు. ఈ సందర్భంగా దాత పిచ్చయ్య డాక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. వివిధ రకాల పోటీ పరీక్షలు వ్రాసి తమ ప్రతిభను నిరూపించుకోవాలన్నారు. మెటీరియల్స్ ను తన సొంత నిధులతో చెల్లిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.వి నారాయణ, గంటా ప్రసాద్, శివకుమార్, పోలయ్య వెంకటేశ్వర రెడ్డి, విల్సన్, రబియ, హుస్సేన్ తదితరులు పాల్గొని విద్యార్థులకు ఉచితంగా మెటీరియల్స్ పంపిణీ చేసిన డాక్టర్ మొర్రి.పిచ్చయ్యను అభినందించారు. పాఠశాల విద్యార్థులు దాతకు కృతజ్ఞతలు తెలిపారు.

# మానవత్వాన్ని చాటిచెప్పే గురజాడ రచనలు విద్యార్థులు చదవాలి - డాక్టర్ బి.ఈ.వి.ఎల్ నాయుడు



**కాకినాడ,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** ఆదిత్య డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో ప్రజాకవి గురజాడ 162వ జయంతి వేడుకలను నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. అడుగుజాడ గురజాడది అది భావికి బాట అంటారు శ్రీశ్రీ. మతములన్నీ మాసిపోవును జ్ఞానమొక్కటి నిలచి వెలుగును అని చాటి చెప్పిన నవయుగ వైతాళికుడు గురజాడ వెంకట అప్పారావు 162వ జయంతి వేడుకలు ఆదిత్య డిగ్రీ కళాశాలలో జరిగాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడుతూ గురజాడ అనగానే ఒక సంఘసంస్కర్త, ఒక మానవతావాది,ఒక దేశభక్తి నాయకుడు గుర్తుకొస్తారని గురజాడ అనేక రచనలు చేసినా " సొంత లాభం కొంత మానుకో పొరుగువారికి తోడుపడవోయ్ దేశమంటే మట్టికాదోయ్ దేశం అంటే మనుషులోయి" అనే మాటలు గురజాడను సాహితీ లోకంలో చిరకాలం నిలబెడతాయని అన్నారు. విద్యార్థులు గురజాడ రచనలు చదవాలని, ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన తెలుగు విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ డీన్ టీ తేజేశ్వరరావు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓపెన్ టెన్త్, ఇంటర్ విద్య పై సదస్సు





**ఆగిరిపల్లి,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఓపెన్ టెన్త్ మరియు ఇంటర్మీడియట్ విద్యపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సదస్సులో మండల విద్యాశాఖ అధికారి సర్వేశ్వరరావు మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్మీడియట్ తప్పిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి టూ కొవ్వలి ఆనంద్ కుమార్, స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయిని బి వి ఎస్ లక్ష్మి, సచివాలయ సిబ్బంది, ఆశ వర్కర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## గణనాథుని లడ్డును మూడు లక్షల 45 వేలకు కైవసం చేసుకున్న ఇరుకులపాటి సోమశేఖర్, దివ్యభారతి దంపతులు



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 21 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గ మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ గ్రామం లోని మియాపూర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడి లడ్డును వేలం పాట 11వ రోజు మంగళవారం నాడు నిర్వహించారు. 3లక్ష 45 వెయ్యి రూపాయలకు ఇరుకులపాటి సోమ శేఖర్,దివ్య భారతి దంపతులు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ లంబోదరుడి లడ్డు తమకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నామని ఇరుకులపాటి సోమ శేఖర్ దంపతులు ఆనందం వ్యక్తం చేశారు.వేలం పాటలో లడ్డు కైవసం చేసుకోవడానికి పలువురు పోటీ పడినప్పటికీ చివరకు ఇరుకులపాటి సోమ శేఖర్ దంపతుల కే ఆ ప్రతిష్టాత్మకమైన గణేషుడి మహాప్రసాదమైన లడ్డును తగ్గించుకోవడం చాలా ఆనందంగా ఉంది అన్నారు.మరోక లడ్డూ లక్కీ డ్రా విజేత ఆర్.ఎల్.పి కుటుంబం కైవసం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ గ్రామపెద్దలు,మియాపూర్ యూత్ సబ్యులు మరియు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు



## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

**గజ్వేల్ సెప్టెంబర్ 21 (వార్తా ప్రభ ప్రతినిధి)** కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా గజ్వేల్ లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్



మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్,పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాజారాం, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు గాడి పల్లి శ్రీనివాస్, పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలి దశ మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా వారిని స్మరిస్తూ వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించడం జరిగిందని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ సమాజం కొండా లక్ష్మణ్ బాపూజీని మరువదు అని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు, ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, పద్మశాలి సంఘం యువజన అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ ప్రధాన కార్యదర్శి నాగరాజు నేత, పద్మశాలి సంఘం నాయకులు గాడి పల్లి శ్రీనివాస్ .గాడిపల్లి బలరాం, గుండు లక్ష్మణ్ , మల్లేశం ,శివకుమార్, సబ్బని నరేష్. కృష్ణ. మెరుగు శ్రీనివాస్, చెర్ల నర్సింలు,కాంగ్రెస్ నాయకులు అస్గర్, రఘుపతి, పద్మశాలి సంఘం సభ్యులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మైనర్ డ్రైవింగ్ పై చట్ట ప్రకారం కేసులు నమోదు

**సిద్దిపేట సెప్టెంబర్ 21 (వార్తా ప్రభ ప్రతినిధి)** మైనర్ డ్రైవింగ్ వల్ల ఎంతోమంది పిల్లలు చనిపోవడం క్షతగాత్రులు కావడం జరుగుతుందన్నారు. అల్లారు ముద్దుగా పెంచుకున్న పిల్లలను ఎంతో కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులు త్రీవ మానసిక క్షోభకు గురవుతున్నారు. ఎంతమంది వచ్చి ఓదార్చిన వారి కుటుంబానికి జరిగిన నష్టాన్ని ఎవరూ పూరించలేరు. మైనర్ డ్రైవింగ్ వల్ల సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, పట్టణాలలో మరియు గ్రామాలలో కూడా రోడ్డు ప్రమాదాలు జరిగి ఎంతోమంది క్షతగాత్రులైనారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా పోలీస్ కమిషనర్ ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ట్రాఫిక్ సిబ్బందికి మైనర్ డ్రైవింగ్ పై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.మైనర్ డ్రైవింగ్ చేసే వారికి, వాహనాలు ఇచ్చిన వారి తల్లిదండ్రులకు సిద్దిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది.మైనర్ డ్రైవింగ్, రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు గురించి సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మరియు ట్రాఫిక్ సిబ్బంది, స్కూల్లలో కాలేజీలలో విద్యార్థిని విద్యార్థులకు విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనల మైనర్ డ్రైవింగ్ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.ఒక రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని చిన్నాభిన్నం చేయడం జరుగుతుందని కారణం లేని మరణం ఒక రోడ్డు ప్రమాదమని, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని వాహనాలు ఇచ్చి వారిని ప్రోత్సహించవద్దని తల్లిదండ్రులకు సూచించారు.ఏదైనా జరగరాని సంఘటన జరిగితే కుటుంబం జీవితాంతం బాధపడే బాధపడే వలసి వస్తుందని చిన్నప్పటినుండి అల్లారు ముద్దుగా పెంచుకున్న పిల్లలను రోడ్డు ప్రమాదం ద్వారా దూరం చేసుకోవడం కుటుంబ సభ్యులకు తల్లిదండ్రులకు తీరని లోటు ఏర్పడుతుందన్నారు.మైనర్లకు వారి కుటుంబ సభ్యులు మరియు తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు ఇవ్వవద్దని వాహనాలు ఇచ్చే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

# అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేకపోతున్న బీఆర్ఎస్!!

■ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ గొప్ప కమిట్మెంట్ కలిగిన నాయకులు ■ రామగుండంలో రెండు వర్గాలుగా విడిపోతున్న బీఆర్ఎస్ ■ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధీటి బాలరాజు



**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 21 (వార్తాప్రభ ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా, రామగుండం నియోజకవర్గంలో అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీ జీర్ణించుకోలేకపోతున్నది అని ఆ పార్టీ నాయకులపై స్వీట్ వార్నింగ్ వ్యక్తం చేశారు రామగుండం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధీటి బాలరాజు. శనివారం ఈ సందర్భంగా బాలరాజు మీడియాతో మాట్లాడుతూ....ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ గొప్ప కమిట్మెంట్ కలిగిన నాయకులు అని అన్నారు. రామగుండం పవర్ ప్లాంట్ సాధించడంతో పాటు 200 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం ఎమ్మెల్యే పనితీరుకు నిదర్శనమని కొనియాడారు. రామగుండంలో బీఆర్ఎస్ నాయకులు రెండు వర్గాలుగా విడిపోతున్నారని, ఈ తతంగం అంతా కూడా రామగుండం నియోజకవర్గ ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని అన్నారు. కనీస అవగాహన లేనివారు నాయకులుగా చలామణి కావడం అత్యంత సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాలరాజు వెంట కాంగ్రెస్ నాయకులు చెరుకు బుచ్చిరెడ్డి, సన్నీ బాయ్, ఉల్లంగుల రమేష్ తదితరులు ఉన్నారు.

## మహాలక్ష్మి పథక లబ్ధిదారులకు రు. 500 ఎల్పీజీ పత్రాన్ని అందజేసిన కొలన్ హనుమంత్ రెడ్డి




**నిజాంపేట్ సెప్టెంబర్ 21 (వార్తాప్రభ)** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం 6 గారెంటీలల్లో భాగంగా ఎల్పిజి సిలిండర్ సబ్సిడీ గ్యాస్ మహాలక్ష్మి పథకం శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి గ్రామ పరిధిలోని తెలంగాణ ప్రభుత్వ సరఫరా చౌక ధరల దుకాణములో మహాలక్ష్మి పథక లబ్దిదారులకు సబ్సిడీ ఎల్పిజి పత్రాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, పౌరసరఫరా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలియజేసారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ పేదల కోసం మరిన్ని పథకాలను కూడా అందుబాటులోకి తీసుకొస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీతారామ్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, శంకర్, అశోక్, యాదయ్య, జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 39వ డివిజన్లో హెల్త్ క్యాంప్!!

■ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

■ మాజీ కార్పొరేటర్ సోమారపు లావణ్య




**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 21 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండంనగర్ పాలక సంస్థ 39వ డివిజన్ పరిధిలో శనివారం రామగుండం మగువా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. లయన్స్ క్లబ్ సభ్యులు, మాజీ కార్పొరేటర్ సోమారపు లావణ్య హెల్త్ క్యాంప్ ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ.... సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని పలు సూచనలను చేశారు. మహిళలు, పేద ప్రజల కోసం ఉచితంగా ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపును చాలామంది వినియోగించుకున్నారని తెలిపారు. మెడికల్ క్యాంపులో డాక్టర్ వనజ, డాక్టర్ లక్ష్మీవాణి, బీనా సింగ్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నాట్య గురువులు డాక్టర్ కళా కృష్ణకు "నాట్య కళా కుసలా సాగర్" పురస్కారం ప్రధానం



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 21 (వార్తాప్రభ):** మాదాపూర్ లోని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం డాక్టర్ రమాదేవి ఆధ్వర్యం లో "రసోల్లాస్" నేషనల్ ఇండియన్ డాన్స్ ఫెస్టివల్ నిర్వహించడం జరిగింది. కూచిపూడి నృత్య ప్రదర్శన లో సురేంద్రనాథ్ మరియు బిజినా అర్ధనారీశ్వరం మరియు ఆదిత్య హృదయం అంశాలను,మోహినియాట్టం నృత్య ప్రదర్శనలో కుమారి అనిత ముక్త శౌర్య ముఖ చలం,చలియెహ్ కుంచనమో, అంశాలను,భరతనాట్య ప్రదర్శనలో ముంబై నుండి విచ్చేసిన ప్రముఖ కళాకారిణి కాశ్మీర త్రివేది బృందం అలరిపు,మహామృత్యుంజయ స్తోత్రం,శివ పంచాక్షరీ స్తోత్రం,తిల్లాన అంశాలను మరియు ప్రియాంక బర్దె జయ దేవా అష్టపది,త్యాగరాయ కీర్తన,మహాగణపతే నురపాటే అంశాలను ప్రదర్శించి మెప్పించారు.ఆంధ్రనాట్యం , పేరిణి నాట్య గురువులు డాక్టర్ కళాకృష్ణ కి "నాట్య కళా కుసలా సాగర"పురస్కారం ప్రధానం చేసారు.తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్మ ప్రొఫెసర్ అలేఖ్య పుంజాల మరియు పూర్వ సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ విజయ భాస్కర్ ముఖ అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.



## లక్నోలో మేయర్ తో కలిసి జిహెచ్ఎంసి కార్పొరేటర్ ల స్టడీ టూర్

### పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 21 (వార్తాప్రభ):** ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో అభివృద్ధి,మౌలిక వసతుల కల్పన ఎలా ఉన్నాయో తెలుసుకోవడానికి, గ్రేటర్ హైదరాబాద్ నుండి 50 మంది కార్పొరేటర్లు నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తో కలిసిగచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి స్టడీ టూర్ లో భాగంగా లక్నో నగరానికి వెళ్లారు. అక్కడ, ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న మౌలిక వసతులు,జరుగుతున్న అభివృద్ధి పనులను అక్కడి అధికారులతో కలిసి పరిశీలించారు. భౌగోలిక పరిస్థితులు,అక్కడి ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతుల గురించి తెలుసుకొని, హైదరాబాద్ నగరంలో అమలు చేయాల్సిన నియమ నిబంధనలు,అభివృద్ధి విధానాలపై అధ్యయనం చేశారు. ఈ సందర్శన ప్రధాన ఉద్దేశ్యం రెండు నగరాల మధ్య సాన్నిహిత్యాన్ని పెంపొందించడం,అలాగే పౌర మరియు అభివృద్ధి కార్యక్రమాల్లో సహకార అవకాశాలను అన్వేషించడం అని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు.



వార్తా ప్రభ
హైదరాబాద్

## రైల్వే కాంట్రాక్టు ఉద్యోగులకు బోనస్ ఇవ్వాలి!!

### కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ డిమాండ్



**పెద్దపల్లి/ రామగుండం: సెప్టెంబర్ 21 (వార్తాప్రభ ప్రతినిధి)** రైల్వేలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సైతం బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు రామగుండం నగరపాలక సంస్థ 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్. ఈ మేరకు శనివారం సౌత్ సెంట్రల్ రైల్వే మల్టిపుల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులతో కలిసి రామగుండం రైల్వే సిడబ్ల్యూ, డిపో ఏడీఎంఈ అధికారులకు పలు డిమాండ్లు తెలియజేస్తూ విజ్ఞప్తి పత్రాన్ని అందజేశారు. సంబంధిత కాంట్రాక్టర్ సైతం బోనస్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న నేపథ్యంలో అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు కార్పొరేటర్.

## ఎమ్మెల్యే గాంధీకి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుభాకాంక్షలు



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 21 (వార్తాప్రభ):** ప్రజా పద్దుల కమిటీ( పి ఏ సి) చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలవతో సత్కరించి,పుష్పగుచ్ఛం అందచేసి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మోహన్ గౌడ్, రవీందర్ రావు,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,శోభన్, కాశినాథ్ యాదవ్,ఇబ్రహీం, అనిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల్లో పౌష్టికాహార లోపం రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి...

### నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి,





**కీసర,నాగారం, సెప్టెంబర్,21:(వార్తా ప్రభ)** పోషణ మాసం సందర్భంగా తేది 01.09.2024 నుండి 30.09.2024 వరకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని లోని 18వ వార్డు ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ చిన్నపిల్లలలో పౌష్టికాహారం లోపం రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారత దేశంలోని చిన్నారుల్లో మరియు గర్భిణీ స్త్రీలు బాలింతలకు పౌష్టికాహార లోపం లేకుండా ఉండటానికి పోషణ్ అభయన్ అనే కార్యక్రమం ప్రవేశ పెట్టారు. ఈ పథకం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమం లో భాగంగా (7) మంది గర్భిణీ స్త్రీలకు చైర్మన్ చంద్రా రెడ్డి ఒక్కొక్కరికి రూ 1000/- చొప్పున ఇచ్చి సామూహిక శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ సీడీపీఓ శారద, మున్సిపల్ మేనేజర్ చంద్ర శేఖర్, కౌన్సిలర్స్ హరిబాబు, శ్రీనివాస్, అంగన్వాడీ సూపర్వైజర్,అంగన్వాడీ టీచర్స్ , గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశం

**హుస్నాబాద్ సెప్టెంబర్21 (వార్తాప్రభ):** హుస్నాబాద్ శుభం గార్డెన్ లో బిఆర్ఎస్ నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయి కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. భవిష్యత్తు బిఆర్ఎస్ పార్టీ దేనిని కార్యకర్తలు ఎవరు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనపై ప్రజలంతా వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. పార్టీ మారిన వారికి ప్రాధాన్యత ఉండదని, ఎవరైతే పార్టీకి విధేయత కలిగి ఉంటారో వారికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యత ఇస్తామన్నారు.

# ఎడిటోరియల్

## జగన్.. ఈ వంద రోజుల్లో పదోసారి!

నిన్నటి దాకా విజయవాడలో ప్రకాశం బ్యారేజీని పడవలు ఢీకొట్టిన ఘటన, ఇప్పుడు శ్రీవారి లడ్డూ తయారీలో జంతువుల కొవ్వులు కలిపారనే ఘటన ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను హీటెక్కిస్తోంది. ఈ రెండు ఘటనల్లో వేళ్లన్నీ వైసీపీ నేతల వైపే చూపిస్తున్నాయని అంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మరోసారి బెంగళూరుకు వెళ్లిపోయారు. గత ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు జగన్ ఒకే ఒక్కసారి మాత్రమే బెంగళూరు వెళ్లారని గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు అధికారం కోల్పోయాక ఈ వంద రోజుల్లోనే ఆయన, తన సతీమణి భారతితో కలిసి పదోసారి బెంగళూరు తరలిపోయారని చెబుతున్నారు. ఎన్నికల్లో ఓడినప్పటి నుంచి దాదాపు ప్రతివారం వీకెండ్ లో జగన్, తన సతీమణితో కలిసి బెంగళూరులోని నివాసానికి వెళ్లిపోతున్నారని టాక్ నడుస్తోంది. మళ్లీ వారం ప్రారంభంలో తాడేపల్లికి వస్తున్నారని గుర్తు చేస్తున్నారు. మళ్లీ వారాంతంలో సతీమణితో సహా జగన్ బెంగళూరు నివాసానికి తరలిపోతున్నారని గుర్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వంద రోజుల్లోనే జగన్ పదోసారి బెంగళూరుకు వెళ్లడం వెనుక ఆసక్తికర చర్చ నడుస్తోంది. వాస్తవానికి జగన్ కు హైదరాబాద్ లోటస్ పాండ్ లోనూ నివాసం ఉంది. అయితే అక్కడ వైఎస్ జగన్ సోదరి, ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, ఆమె తల్లి విజయమ్మ నివాసం ఉంటున్నారు. లోటస్ పాండ్ నివాసంలో జగన్ కు, షర్మిలకు ఇద్దరికీ వాటాలున్నాయని సమాచారం. అయితే వైఎస్ షర్మిలతో వచ్చిన రాజకీయ విభేదాలతో జగన్ లోటస్ పాండ్ నివాసానికి వెళ్లడం లేదని అంటున్నారు. 2019లో ఎన్నికల్లో అధికారంలోకి రాకముందు కూడా వైఎస్ జగన్ హైదరాబాద్ లోని లోటస్ పాండ్ నివాసంలోనే ఉండేవారు. రాజకీయ కార్యకలాపాలు, పార్టీ కార్యక్రమాల కోసం ఆంధ్రప్రదేశ్ కు వచ్చేవారు. ఇప్పుడు అధికారం పోయాక జగన్ హైదరాబాద్ కు కాకుండా బెంగళూరుకు తరచూ వెళ్తుండటం హాట్ టాపిక్ గా మారింది. హైదరాబాద్ లోటస్ పాండ్ నివాసంలో ఉండటానికి ఇష్టం లేకే జగన్ బెంగళూరులో ఉంటున్నారని చెబుతున్నారు. అంతేకాకుండా జగన్ కాంగ్రెస్ కూటమి (ఇండియా)కు దగ్గరవుతున్నారని టాక్ నడుస్తోంది. ప్రస్తుతం అధికారంలో ఉన్న టీడీపీ, జనసేన, బీజేపీలకు కాంగ్రెస్ పార్టీ ప్రత్యర్థిగా ఉంది. టీడీపీ, జనసేన ఎన్డీయే కూటమిలో ఉన్నాయి. దీంతో జగన్ కాంగ్రెస్ పార్టీకి దగ్గరవుతున్నారని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే జగన్ బెంగళూరుకు వెళ్లడానికి మొగ్గుచూపుతున్నారని చెబుతున్నారు. కర్ణాటకలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి, ఆ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ ద్వారా జగన్ కాంగ్రెస్ కూటమికి దగ్గరవుతున్నారని ప్రచారం జరుగుతోంది. ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో జగన్ అధికారాన్ని కోల్పోయారు. ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. ఇంకోవైపు కేంద్రంలో చక్రం తిప్పడానికి కూడా అవకాశం లేకుండా పోయింది. లోక్ సభకు కేవలం నలుగురు ఎంపీలు మాత్రమే గెలిచారు. రాజ్యసభలో 11 మంది సభ్యుల బలం ఉన్నా వారిలో ఇద్దరు వైసీపీకి రాజీనామా చేశారు. అంతేకాకుండా తమ పదవుల నుంచి కూడా వైదొలిగారు. మరికొందరు వీరి బాటలోనే ఉన్నారని అంటున్నారు. ఈ నేపథ్యంలో అటు రాష్ట్రంలోనూ, ఇటు కేంద్రంలోనూ వైఎస్ జగన్ కు చక్రం తిప్పడానికి అవకాశం లేకపోవడంతోనే ఆయన తరచూ బెంగళూరు బాటపడుతున్నారని అంటున్నారు. జగన్ హైదరాబాద్ వెళ్లకపోవడానికి ఇంకో కారణం కూడా వినిపిస్తోంది. తెలంగాణలో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉన్నారు. ఆయనపై గతంలో జగన్ పలు ఆరోపణలు చేశారు. అంతేకాకుండా రేవంత్ సీఎం అయినప్పుడు మర్యాదపూర్వకంగానైనా జగన్ శుభాకాంక్షలు తెలపకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో హైదరాబాద్ కంటే కూడా బెంగళూరుకు వెళ్లడానికే జగన్ ఇష్టపడుతున్నారని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఐదేళ్లూ జగన్ ఇలా బెంగళూరుకు, విజయవాడకు షటిల్ సర్వీస్ చేస్తారని టాక్ నడుస్తోంది.

## దుర్గ్గామాత దేవాలయానికి శ్రీకాంత్ విరాళం



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 21( వార్తా ప్రభ ప్రతినిధి):-** దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని శ్రామిక నగర్ (కొత్త గేటు) స్వయంభు దుర్గామాత దేవాలయ కమిటీ సభ్యులకు జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు, సెంట్రల్ ఆంధ్రా ప్రచార కమిటీ కో - ఆర్డినేటర్ బొళియశెట్టి శ్రీకాంత్ దంపతులు రూ.10,116 శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాల సందర్భంగా ప్రతిఏటా మాదిరిగా ఈ సంవత్సరం కూడా తనవంతు సహకారం అందించినట్లు చెప్పారు. ప్రజలందరిపై దుర్గా మాత ఆశీస్సులు ఉండాలని, అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.

## పరోపకారముంది!!




విరిసే పూలలోన
కురిసే వానలోన
పరోపకారముంది
మెరిసే మెరుపులోన
ప్రాకే తీగల్లో
పారే యేరుల్లో
పరోపకారముంది
పాడే గొంతుల్లో
మండే సూర్యునిలో
పండే చేనుల్లో
పరోపకారముంది
ఉండే గృహముల్లో
చేసే చేతల్లో
వ్రాసే రాతల్లో
పరోపకారముంది
వేసే అడుగుల్లో
మెచ్చే మనసుల్లో
నచ్చే మనుషుల్లో
పరోపకారముంది
ఇచ్చే చేతుల్లో

**-గద్వాల సోమన్న**
,9966414580

# సంగం మండలంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

- ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మెట్టుకూరు ధనుంజయ రెడ్డి
- సంక్షోభంలో ఉన్న రాష్ట్రంలో మంచి సుపరిపరిపాలన అందిస్తున్న నాయకుడు చంద్రబాబే - ధనుంజయ రెడ్డి






**సంగం, సెప్టెంబర్ 21 (వార్తప్రభ)** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా సంగం మండలం జెండా దిబ్బ గ్రామంలో ఎన్డీసీసీబీ మాజీ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఆయనకు టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి తిరిగి వంద రోజులు ప్రభుత్వం అందించిన సంక్షేమాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షోభంలోనూ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రాష్ట్రం లో మంచి సుపరిపాలన అందించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని పేర్కొన్నారు. 3000 రూపాయల పెన్షన్ ను 4000 రూపాయలు చేసి ఒకటో తేదీ ఇంటింటికి వచ్చి పెన్షన్ ను అందిస్తున్నారని అన్నారు. పేదోళ్ల ఆకలిని తీర్చే అన్న క్యాంటీన్ ను తిరిగి ప్రారంభించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని అన్నారు. ప్రభుత్వ అధికారులకు ఒకటో తేదీనే జీతాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సోమశిల జలాశయం అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న వ్యక్తి ఆనం రామనారాయణరెడ్డి అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సోమ్లా నాయక్, ఎంపీడీఓ అప్పాజీ, టిడిపి మండల అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్, నాయకులు కర్నాటి రవీంద్రారెడ్డి, వెంగారెడ్డిపాలెం సర్పంచ్ ఆనం ప్రసాద్ రెడ్డి, నరేష్ నాయుడు,బాణా శ్రీనివాసులు రెడ్డి, మహిళా నాయకురాలు మంజులా నాయుడు,షేక్ బాబు, విజయ్ కృష్ణారెడ్డి, దయాకర్ గౌడ్, జనసేన నాయకులు భాను కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణదాతలకు జీవో 85 వల్ల భవిష్యత్తు అంధకారం!!!




**మచిలీపట్నం సెప్టెంబర్ 21 (వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్స్ అసోసియేషన్ స్టేట్ యూనియన్ ఆదేశాలు అనుసరించి శనివారం కృష్ణా జిల్లా వైద్యులు వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయము మచిలీపట్నం వద్ద శాంతియుతంగా నల్ల రిబ్బన్ నోటికి కట్టుకుని నిరసన తెలిపారు. డా. శివ రామ కృష్ణ మాట్లాడుతూ, జీవో నెంబర్ 85 వల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని డాక్టర్లకు అన్యాయం జరుగుతుందని, ఆ జిఓ ప్రకారం పీజీ ఇన్ సర్వీస్ కోటా పర్సంటేజ్ సగానికి పైగా తగ్గించారని, ఆ జిఓ ని వెంటనే రద్దు చేయాలని కోరారు. తమకు పాత పద్ధతి లో కోటను తిరిగి అమలుచేయాలి.మేము కొత్తగా ఏమి డిమాండ్ చేయడంలేదని తెలియజేశారు. అలాగే టైం బౌండ్ ప్రమోషన్స్ గురించి మాట్లాడుతూ సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా ఉద్యోగంలో చేరి సివిల్ అసిస్టెంట్ సర్జన్ గానే రిటైర్ అవ్వడం బాధాకరం అన్నారు. ఈ వేదికగా టైం బౌండ్ ప్రమోషన్స్ ఇవ్వాలని కోరారు.

# ప్రపంచ ప్రఖ్యాత పెన్నులకు వేదిక వి హెచ్ ఆర్ గ్యాలరీ

- ఆకట్టుకొంటున్న అంతర్జాతీయ కంపెనీలకు చెందిన పెన్నులు పెన్ ఓ ఫిలియా పెన్ షో ప్రదర్శన
- రూ 2 లక్షల 15 వేల విలువైన పెలికాన్ పెన్ను కుదా ఇక్కడే లభ్యం



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన రూ 2 లక్షల 15 వేల విలువైన పెలికాన్ కంపెనీ తయారు చేసిన అరుదైన సిరా పెన్ను (కలము) విజయవాడ నగరంలో ఆకట్టుకొంటుంది.ప్రపంచ వ్యాప్తంగా కేవలం 888 మాత్రమే పెలికాన్ కంపెనీ తయారు చేసిన అరుదైన పన్నులు ఉన్నాయి. బంగారంతో తయారు చేసిన ఈ పెన్నులు ఇండియా లో కేవలం 7 మాత్రమే ఉన్నాయి. ఆ 7 పెన్నుల్లో ఒకటి నేడు విజయవాడలో పెన్నుల ఎగ్జిబిషన్ లో ఉందని ఎగ్జిబిషన్ నిర్వాహకులు తెలిపారు. పెన్ను 24 క్యారెట్స్,పాలీ 18 క్యారెట్స్ బంగారంతో తయారైన ఈ బంగారు పెన్ను ఇక్కడ అమ్మకానికి పెట్టారు.రూ 450 నుండీ రూ 1 లక్ష 50 వేల ధరలున్న రకరకాల డిజైన్ల పన్నులు ప్రదర్శన, అమ్మకాలు నిర్వహించారు.అంతర్జాతీయ కంపెనీలు చెందిన పలు రకాలైన పెన్నులు నగర ప్రజల ముందుకు వచ్చాయని నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం ప్రారంభమైన ఈ ఎగ్జిబిషన్ ఆదివారం వరకూ నగర ప్రజలకు అందుబాటులో ఉంటుంది. బందర్ రోడ్ పీవీపీ సమీపంలో వి హెచ్ ఆర్ గ్యాలరీ లో 25 అంతర్జాతీయ కంపెనీలు తయారుచేసిన వివిధ రకాలైన పెన్నులు అన్ని వర్గాలు ప్రజలు కొనుగోలు చేసే విధంగా పెన్నుల ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. వి హెచ్ ఆర్ గ్యాలరీ వాళ్ళు ఇక్కడ ఎక్స్ క్లూజివ్గా పెన్ షోరూమ్ మొగల్రాజపురం రోడ్లో యువత ప్రస్తుతం సెల్ ఫోన్లు, కంప్యూటర్లు, తదితర వాటికే అంకితమవుతున్న దశలో వారి దృష్టి మరల చూడటానికే ఇలాంటి ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయన్నారుసంస్థ అధినేత హరీష్ దేశాయ్ అన్నారు.

# దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా చేయబోవు ఏర్పాట్లను పరిశీలించిన నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ప్రశాంతమైనవాతావరణంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా భక్తులు అందరూ ఆనందోత్సవాలతో శాంతి భద్రతల మధ్య ప్రశాంతమైన వాతావరణంలో అమ్మవారి దర్శనం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేయబోవు భద్రతా ఏర్పాట్లను శనివారం పరిశీలించారు. అధికారులకు అవసరమైన



సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ నేపథ్యంలో నగర పోలీస్ కమీషనర్ , తూర్పు జోన్ డి.సి.పి. గౌతమి షాలి, టెంపుల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు ప్రయాణించు రైల్వే స్టేషన్, బస్ స్టాండ్ పరిసరాలు, పద్మావతి ఘాట్, సీతమ్మ వారి స్నాన ఘాట్, భవాని, పున్నమి ఘాట్లను, వినాయకుడి గుడి వద్ద నుండి అమ్మవారి టెంపుల్ వరకు భక్తుల దర్శన నిమిత్తం రావడానికి ఏర్పాటు చేసిన క్యూలైన్లను, అదేవిధంగా దర్శనం అనంతరం భక్తులు వెళ్లు మార్గాలను పరిశీలించి, ఎక్కడా ఇబ్బందులు లేకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ ఇంజనీరింగ్ అధికారులకు సూచనలిచ్చారు.అదేవిధంగా క్యూ లైన్లు, ఘాట్లు , పార్కింగ్ ప్రదేశాలు, ప్రసాదం కౌంటర్లు మరియు ఇతర ప్రదేశాలలో ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు మరియు ఇతర శాఖల అధికారులకు తగు సూచనలను మరియు సలహాలను అందించారు.ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తో పాటు తూర్పు జోన్ డి.సి.పి. గౌతమి షాలి, ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు, దేవస్థాన ఇంజనీరింగ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు శ్రీ విజేత విద్యార్థి ఎంపిక




**పొదలకూరు సెప్టెంబర్ 21 (వార్తాప్రభ)** స్థానిక శ్రీ విజేత ఇంగ్లీష్ మీడియం నందు 9 వ తరగతి చదువుతున్న ఎం.శివ దినేష్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని పాఠశాల కరస్పాండెంట్ జి.కామాక్షి నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 20 వ తేదీన నెల్లూరు జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ వారు నిర్వహించిన అండర్ -19 ఎంపిక పోటీలో టెన్నిస్ బాల్ క్రికెట్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా జట్టు లో స్థానం సాధించినట్లు ఆమె తెలిపారు.ఈ నెల 22 న వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం లో నిర్వహించే "అండర్ -19 టెన్నిస్ బాల్ క్రికెట్ చాంపియన్ షిప్ -2024 " లో పాల్గొంటాడని ఆమె తెలిపారు.తమ పాఠశాల విద్యార్థి రాష్ట్ర స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలకు ఎంపికవడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ జి . కామక్షినాయుడు ఉపాధ్యా యులు కె.మాల్యాద్రి సుష్మిత మౌనిక ఈశ్వర్ రెడ్డి శ్రీహరి ఇందిర హాసన్ అబిద్ క్రాంతి ఎంపికైన విద్యార్థికి అభినందనలు తెలియజేశారు.

# ఐక్యం ఫౌండేషన్ చిరు సాయం!!!

**మచిలీపట్నం సెప్టెంబర్ 21 (వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం శనివారం శ్రీ బాలాజీ విద్యాలయం పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న డ్రైవర్స్ కాలనీకి చెందిన సంతోష్ అనే విద్యార్థి గత కొన్ని రోజులుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన సంతోష్ తల్లిదండ్రుల కూలి పనులు చేసుకుంటారు. విద్యార్థి కి వైద్యం చేయించడం తల్లిదండ్రులకు తలక మించిన భారంగా ఉంది అదే సమయంలో మచిలీపట్నంకు చెందిన దాతలు తమకు సహాయం చేయవలసిందిగా విన్నవించుకుంటూ ఒక వీడియోను రూపొందించారు దీనికి స్పందించిన ఐక్యం ఫౌండేషన్ ముందుకు వచ్చి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న సంతోష్ కు వైద్య ఖర్చులు నిమిత్తం పదివేల రూపాయల నగదును తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు ఐక్యం ఫౌండేషన్ కు చెందిన వైస్ ప్రెసిడెంట్ ఆకూరి శ్వేతకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# అసైన్మెంట్ భూములపై ఆర్డిఓ సమీక్ష

**చేజర్ల సెప్టెంబర్ 21 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన చేజర్ల తహశీల్దారు కార్యాలయం ను ఆత్మకూరు ఆర్డీవో ఆకస్మిక తనిఖీ చేశారు.అసైన్మెంట్ భూములపై రెవెన్యూ అధికారులతో ఆత్మకూరు ఆర్డీవో కె.మధులత శనివారం సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలం లోని అసైన్మెంట్ భూములను రెవెన్యూ సిబ్బంది త్వరితగతిన పరిశీలన చేసి నివేదికను తమకు అందజేయాలన్నారు.దీనిపై ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన విజ్ఞప్తులను రోజులలో భూ సమస్యలను పరిష్కరించా లన్నారు.ఆరోజు వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో చేజర్ల తహశీల్దారు ఏవి రమణారావు ఉన్నారు.



# జనవరిలో బీచ్ ఫెస్టివల్ నిర్వహించేందుకు సన్నాహాలు

- అక్టోబర్ నాటికి పర్యాటకులకు వినియోగంలోకి కాకినాడ బీచ్ ఫ్రంట్ పార్కు
- సీఎం,ఉప ముఖ్యమంత్రి సూచనల కనుగుణంగా రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి చర్యలు
- పిఠాపురంలోని యు.కొత్తపల్లిలో స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెూటల్ మేనేజ్మెంట్ సందర్శన.. అడ్డంకులు అధిగమించి త్వరలోనే అదుబాటులోకి తెస్తామని హామీ
- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్



**కాకినాడ, సెప్టెంబర్ 21 (వార్తా ప్రభ ప్రతినిధి)**కాకినాడ బీచ్ ఫ్రంట్ పార్క్ ని అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు సంసిద్ధులుగా ఉన్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.. శనివారం కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఆర్ డి తో కలిసి మంత్రి కందుల దుర్గేష్ కాకినాడ బీచ్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు.. స్థానికంగా పర్యాటక అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలను అధికారులని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఎంతో అద్భుతమైన సముద్రం ఒకవైపు, పక్కనే ఆనుకొని బ్యాక్ వాటర్ తో కూడిన ఫ్రాక్ మరోవైపు, సమీపంలో పచ్చదనంతో కలిపి సుందరమైన ప్రాంతంగా కాకినాడ బీచ్ పర్యాటకులను ఆకర్షిస్తుందన్నారు. గతంలో కాకినాడ బీచ్ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడం వల్ల అభివృద్ధి కుంటుపడిందన్నారు..గతంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో స్వదేశీ దర్శన్ పథకం కింద కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించినప్పటికీ వాటిని పూర్తి చేయడంలో అశ్రద్ధ వహించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని పర్యాటక ప్రాజెక్టులను పట్టాలెక్కించాలని భావించిందని తద్వారా పర్యాటక రంగంలో అభివృద్ధి సాధించాలని సంకల్పించింది అన్నారు.. ఈ నేపథ్యంలో కాకినాడ బీచ్ ప్రాంతంలో పర్యటిస్తున్నామన్నారు.పర్యటనలో స్థానిక ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఆర్ డి, జిల్లా పర్యాటక శాఖ అధికారి పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వసంత



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 21(వార్తా ప్రభ ప్రతినిధి):–** వరద బాధితులకు నిత్యవసర వస్తువుల పంపిణీ కొనసాగుతూనే ఉంది. దీనిపై ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇబ్రహీంపట్నం మండలం కొటికలపూడి, కేతనకొండ గ్రామాల్లో సర్పంచి నళిని విన్ స్టన్ యునైటెడ్ క్రిస్టియన్ చర్చ్ ఆఫ్ ఇండియా వారి సౌజన్యంతో వరద బాధితులకు నిత్యావసర వస్తువులను శనివారం పంపిణీ చేశారు. మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వాటిని స్వయంగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గంలో వరద బాధితులకు రాష్ట్రప్రభుత్వం నుంచి 75 వేల నిత్యావసర వస్తువుల కిట్లను అందజేశామన్నారు. ప్రభుత్వంతో పాటు దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో వరద బాధితులను, పేద కుటుంబాలను ఆదుకుంటున్నట్లు పేర్కొన్నారు. పేదలను ఆదుకునే వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.

## వాహనాలను రిపేర్లు చేసి బాధితులకు అందజేసే పక్రియ వేగవంతం చేస్తున్నాం

### ఇన్సూరెన్స్ క్లెయిమ్ ద్వారా 1730.19 లక్షలు అందజేసాం– రవాణాశాఖ

**విజయవాడ,సెప్టెంబర్ 21 (వార్తా ప్రభ ప్రతినిధి)** వరద ముంపుకు గురైన మోటార్ వాహనాలను రిపేర్లు చేసి త్వరగా బాధితులకు అందజేసే విధంగా రవాణాశాఖ చర్యలు తీసుకుంటుంది. విజయవాడలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఉన్న రవాణా కమిషనర్ కార్యాలయం నుండి ఒక పత్రిక ప్రకటనను విడుదల చేసింది. వరద ముంపుకు గురైన వాహనాలకు సంబంధించి ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లను త్వరగా పొందేందుకు రవాణాశాఖ పర్యవేక్షిస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఇన్సూరెన్స్ కంపెనీలతో సమావేశాలు నిర్వహించి, సుమారు 4836 పాలసీదారులకు 1730.19 లక్షలను అందజేయడం జరిగింది. 65 సర్వీసింగ్ సెంటర్లలో 2258 వాహనాలు మరియు లోకల్ మెకానిక్‌ల సహాయంతో 4676 వాహనాలను రిపేర్ చేయించబడ్డాయి. వాహన రిపేర్లను త్వరగా పూర్తి చేసి యజమానులకు అందజేయడానికి రవాణాశాఖ కృషి చేస్తోంది. ఇతర జిల్లాల నుండి 67 మంది మోటార్ వాహన తనిఖీ అధికారులను విజయవాడకు రప్పించి, ప్రతి ఐదు సర్వీసింగ్ స్టేషన్లకు ఒక ఎం.వి. ఇన్స్పెక్టర్‌ను కేటాయించి వాహనాల రిపేర్లను వేగవంతం చేయిస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వరద ముంపులో చిక్కుకున్న ప్రజలకు ఆహారం అందించడం, మరియు సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో రవాణాశాఖ కీలక పాత్ర పోషించింది.

## విద్యార్థులు హిందీ భాషపై పట్టు సాధించాలి

### దక్షిణ భారత హిందీ ప్రచార సభ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పేరిశెట్టి శ్రీనివాసరావు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యార్థులు హిందీ భాషపై పట్లు సాధించాలని దక్షిణ భారత హిందీ ప్రచార సభ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పేరిశెట్టి శ్రీనివాసరావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల హిందీ విభాగం ఆధ్వర్యంలో హిందీ దివాస్ సప్తాహ్ ముగింపు సందర్భంగా హిందీ అవశ్యకతపై సదస్సును ఆ కళాశాల సెమినార్ హాల్ శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ పేరిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతదేశంలో ప్రజలను అనుసంధానం చేయటంలో హిందీ భాషా గొప్ప సాధనంగా పని చేస్తుందన్నారు. సుమారు వెయ్యి సంవత్సరాలుగా హిందీ భాష మరింత వేగంగా ముందుకు దూసుకుపోతుందన్నారు. కృత్రిమ మేథోరంగంలోనూ హిందీ భాష వినియోగం పెరగటం శుభపరిణామమన్నారు. భాషపై పట్లు సాధించటం ద్వారా దేశంలో ఏ ప్రాంతంలోనైనా చక్కని విజయాలను సాధించవచ్చున్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ కృష్ణవేణి మాట్లాడుతూ హిందీ భాషా విశిష్టతను గురించి ప్రతి ఏటా హిందీ దివాస్ వారోత్సవాలను నిర్వహిస్తున్నారని చెప్పారు. అదే క్రమంలో తమ కళాశాల హిందీ విభాగం సైతం చక్కని కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమాన్ని విభాగాధిపతి జే జానకి, అధ్యాపకులు కే రేణుక, డాక్టర్ కే కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ పశ్చిమ 42 వ,డివిజనులో ఘనంగా ఎన్డీయే కూటమి 100 రోజుల పాలన వేడుకలు

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 42వ డివిజన్లో ఎన్డీయే కూటమి ప్రభుత్వ 100 రోజుల వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శివాజీ



ముదిరాజ్ జనసేన పార్టీ అధ్యక్షులు తిరుపతి సురేష్ ఆధ్వర్యంలో కూటమి 100 రోజుల వేడుకలు సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం శివాలయం సెంటర్లో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో భవానిపురం పశ్చిమ నియోజకవర్గం సీనియర్ నాయకులు పునుగుపాటి చిన్న సుబ్బయ్య, కొనికి కొండయ్య , సుబ్రహ్మణ్యం, జస్వంత్ ,హనుమంతరావు, ప్రకాష్, శివ, జనసేన నాయకులు మోహన్ వినోద్, ఆయాజ్, చిన్నారి, జీఎంసీ చౌదరి, కేసన్ రమేష్ ,వెంకట్రావు,కృష్ణ,వినయ్, సత్యనారాయణ.. మరియు కూటమి ప్రభుత్వ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బందరు భవిష్యత్తుకు నాదీ భరోసా– కొల్లు రవీంద్ర!!!

- గ్రామ గ్రామానా అభివృద్ధి.. గడపగడపనా సంక్షేమం అందిస్తాం
- ఏడాదిలో బందరు పోర్టును పూర్తి చేసి చూపిస్తాం
- భారత్ పెట్రోలియం రిఫైనరీతో బందరు చరిత్రను తిరగరాస్తా
- ప్రతి ఇంట్లోనూ ఒక వ్యాపార వేత్త ఉండేలా అభివృద్ధి
- ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం సెప్టెంబర్ 21 (వార్తా ప్రభ ప్రతినిధి)**గ్రామ గ్రామానా స్పష్టమైన అభివృద్ధి కార్యక్రమాలు, గడపగడపనా మెరుగైన సంక్షేమ పథకాలు అందించి నియోజకవర్గాన్ని అభివృద్ధికి రోల్ మోడల్‌గా తీర్చి దిద్దుతానని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం పరిధిలోని 50వ డివిజన్, 24వ డివిజన్ల పరిధిలో నిర్వహించిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల నిర్మాణాల పేరుతో పేదల్ని దోచుకున్నారు. తాగునీరు, విద్యుత్ కనెక్షన్, మరుగు కాల్వలు కూడా లేకుండా పేదల్ని దగా చేశారు. మరోవైపు ఇల్లు మంజూరు చేయాలంటే లంచాలు డిమాండ్ చేసి పేదల్ని రోడ్డున పడేశారు. ఐదేళ్ల పాలనలో ప్రజలు రోడ్డెక్కాలన్నా భయమే, ప్రశ్నించాలన్నా భయమే అన్నట్లు సాగింది. వారి భయాలను, సమస్యల్ని నివృత్తి చేస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ఐదేళ్లుగా రాష్ట్రానికి ఆదాయం లేదు. పెట్టుబడులు లేవు. ఉన్న పరిశ్రమల్ని తరిమేసి పైశాచిక ఆనందం పొందారు. అలాంటి సమస్యల నుండి రాష్ట్రాన్ని బయటకు తీసుకొచ్చి అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నాం. మంచి ప్రభుత్వం రావాలని ప్రజలంతా కోరుకున్నారు. 94 శాతం సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. వంద రోజుల్లో చేసిన మంచిని ప్రజలకు తెలియజేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టాం. త్వరలోనే దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లను అందిస్తాం. గతంలో దీపం పథకం కింద గ్యాస్ కనెక్షన్లు అందించిన ఘనత చంద్రబాబుదే. ఇప్పుడు మళ్లీ దీపం పథకం కింద దీపావళి నుండి.. ప్రతి ఇంటికీ ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందించబోతున్నాం.

### ప్రతి హామీని అమలు చేసి తీరుతాం

చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ల పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, స్కిల్ సెన్సస్ అనే ఐదు సంతకాలు పెట్టారు. ఆ మేరకు జులై నుండే పెంచిన పెన్షన్ మొత్తాన్ని అందించాం. ఇప్పటికే వందకు పైగా అన్న క్యాంటీన్లు తెరిచి ఆకలి తీరుస్తున్నాం. 16,700 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చాం. స్కిల్ సెన్సస్ కు చర్యలు తీసుకుంటున్నాం.

### జగన్ ఐదేళ్ల పాలనలో అభివృద్ధి నిర్వీర్యం

జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో గ్రామాల అభివృద్ధిని, రైతుల అభ్యున్నతిని గాలికి వదిలేశారు. పంచాయతీలకు నిధులివ్వకపోగా.. కేంద్రం ఇచ్చిన నిధుల్ని సైతం బొక్కేశారు. మేం అధికారంలోకి రాగానే కేంద్రం నుండి పంచాయతీలకు నిధులు మంజూరు చేశాం. రైతులకు రూ.1640 కోట్లు మంజూరు చేశాం. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధికి నిధులిచ్చాం. మచిలీపట్నం మున్సిపాలిటీల్లో రోడ్ల నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరయ్యాయి. ప్రభుత్వం నుండి నిధులు తెచ్చుకోవడం చేతకాని వ్యక్తుల కారణంగా గ్రామాల్లో అభివృద్ధి నిర్వీర్యమైంది. ఈ రోజు హామీ ఇస్తున్నా గతంలో కంటే ఎక్కువ కష్టబడతా, ఎక్కువ నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించి తీరుతా.

### బందరు పోర్టుకు పూర్వ వైభవం తీసుకొస్తాం

మరో ఏడాదిన్నరలో బందరు పోర్టును పూర్తి చేసి చూపిస్తాను. దాదాపు రూ.60వేల కోట్ల పెట్టుబడితో భారత్ పెట్రోలియం రిఫైనరీ వస్తోంది. తద్వారా ఇక్కడే ఉద్యోగాలు కల్పించి తీరుతాం. ప్రతి ఇంట్లో ఒక వ్యాపార వేత్త ఉండేలా చర్యలు తీసుకునే బాధ్యత నాది. మన యువతలో నైపుణ్యాలు పెంచడమే లక్ష్యంగా స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. మన ఉద్యోగం చేయడం కాదు.. పది మందికి ఉద్యోగాలిచ్చే స్థాయికి నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతాను. గతంలో నిలిపివేసిన టిడ్కో ఇళ్లను పూర్తి చేసి పేదలకు అందిస్తా. అదే సమయంలో గ్రామీణ ప్రాంతాల్లోని ఇళ్ల స్థలాల విషయంలో నెలకొన్న న్యాయపరమైన చిక్కుల్ని కూడా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాను. డివిజన్ల వారీగా సమస్య పరిష్కారానికి కట్టుబడి ఉన్నాను. కొత్త పెన్షన్లను కూడా మంజూరు చేస్తాం. దివ్యాంగుల పెన్షన్ రూ.6000, మంచానికే పరిమితమైన వారికి ఏకంగా రూ.15 వేలు అందిస్తున్నాం.

### వెంకన్న ప్రసాదాన్నీ అపవిత్రం చేశారు

మనిషనే వాడు ఎవడైనా తిరుమల ప్రసాదంలో పందికొవ్వు, గొడ్డు కొవ్వును కలుపుతారా? ఇలాంటి దుర్మార్గుడిని ఏం చేయాలో మీరంతా ఆలోచించాలి. దేవాలయం మొత్తం సంప్రోక్షణ చేస్తున్నారు. వెంకటేశ్వర స్వామి అంటే మతాలకు అతీతమైన వారు. ఆ స్వామి విషయంలో తిక్క తిక్క వేషాలేస్తే తీవ్రమైన పరిణామాలుంటాయని గుర్తుంచుకోవాలి. తిరుపతి లడ్డూ విషయంలో కూడా కక్కుర్తి పడ్డ జగన్ రెడ్డిని ఏం చేయాలో ప్రజలే ఆలోచించాలి. స్వచ్ఛమైన నెయ్యి వాడాల్సిన చోట.. విజిటెబుల్ ఆయిల్, గొడ్డు కొవ్వు, పంది కొవ్వులతో చేసిన నెయ్యి వినియోగించడం జగన్ రెడ్డి దుర్మార్గాలకు పరాకాష్ట అన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం అంటూ ప్రజలు నుండి విశేష స్పందన

### – జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ అఫ్సర్



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 21(వార్తా ప్రభ ప్రతినిధి):–** కొండపల్లి మున్సిపాలిటీలో గల 28వ డివిజన్లో ఖిల్లా రోడ్ వద్ద ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతిఇంటింటికి వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో చేసిన మంచి పనులను ప్రజలకు వివరించారు తెలుగుదేశం పార్టీ నాయకులు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేషాలు స్పందన లభిస్తుందని,ప్రజలు చంద్రబాబు నాయుడు 100 రోజుల్లోనే ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తే ఆయన ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తారని హర్షం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబునాయుడు అనేక విధాలుగా రాష్ట్ర ఆదాయాన్ని పెంచుతూ చెప్పిన ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని కూడా అమలు చేస్తున్నారనివృద్ధాప్య పింఛను ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెలలోనే 2000 నుంచి 4 వేలకు పెంచి ప్రతినెల ఒకటో తారీఖున ప్రజలకు ఇస్తున్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని అలాగే చెప్పిన మాట ప్రకారం అన్న క్యాంటీన్లను ప్రారంభించడం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను ప్రజా శ్రేయస్సు కోసం రద్దు చేయడం జరిగిందని, అలాగే మెగా డీఎస్సీ వేయడం జరిగిందని రేపు దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం కూడా ప్రారంభించబోతున్నారని అలాగే వరద బాధితులకు కష్టాల్లో ఉన్న ప్రజలకు ఒక తండ్రిలా ఆదుకున్న నాయకుడు నారా చంద్రబాబునాయుడు. ప్రతి ఇంటికి కరపత్రాలు ఇచ్చి ఇది మంచి ప్రభుత్వం అనే స్టిక్కర్లను ఇళ్ల తలుపులకు అంటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది రామ తోపాటు జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ అఫ్సర్, బూత్ ఇంచార్జ్ సయ్యద్ ఫర్హాన్, షేక్ బాజీ పాలపర్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలకు అతీతంగా కృష్ణా మిల్క్ యూనియన్ అధ్యక్షుగానే పాటు పడుతున్నా..

■ తెలుగుదేశం పార్టీ భావజాలం నా నరనరాల్లో ఉంది ■ ఏనాడు నా తెదేపా భావాన్ని కృష్ణా మిల్క్ యూనియన్ పై రుద్దలేదు ■ కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు వెల్లడి



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ గా పాడి పరిశ్రమ కోసం రోజుకి 19 గంటల సమయం కేటాయించి పాడి రైతులు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అంతేగానీ రాజకీయ పార్టీలకు ఈ మిల్క్ యూనియన్ కి ముడి పెట్టొద్దని కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు వెల్లడించారు. శనివారం మిల్క్ ఫ్యాక్టరీ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1 లక్షా 50 వేలమంది పాడి రైతులు ఈ సంస్థకి యజమానులు ఐతే తమ పాలకవర్గం పాలేరుల్లా పనిచేస్తుందని ఇలాంటి సమితిలో వైసీపీ వారు తెదేపా వారూ వున్నారని ఏనాడు రాజకీయ పార్టీలు ప్రస్తావన లేకుండా కేవలం పాడి రైతులు అభివృద్ధి ధ్యేయంగా అందరూ ఒక్కతాటిపై ఉన్నామని దయచేసి ఈ సంస్థను,తనను రాజకీయ పార్టీలు మకిలి అంటిచొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. తనపై ప్రతిపక్ష పార్టీ దినపత్రిక ప్రచురించిన కథనాలకు చలసాని పై విధంగా ఖండించారు. ఈ సమావేశంలో ఆయనకు అండగా పాలకవర్గం సభ్యులు కుడా పాల్గొన్నారు.

## కుంభాభిషేకం రేవులో స్వచ్ఛ సాగర్ సురక్ష సాగర్



**కాకినాడ సెప్టెంబర్ 21 (వార్తా ప్రభ ప్రతినిధి)**మత్స్యకార సంక్షేమ సమితి ఇన్ కాయిస్ సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛ సాగర్ సురక్ష సాగర్ కార్యక్రమం కాకినాడ కుంభాభిషేకం రేవులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు మెరేన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ముఖ్యఅతిథిగా హాజరై తీర ప్రాంతంలో అనేకమంది అనేక రకాల ప్లాస్టిక్ వాడి పాడేయటం వలన మత్స్య సంపద తగ్గిపోతుందన్నారు. అలాగే వివిధ ఫ్యాక్టరీ నుండి విడుదలయ్యే కాలుష్యం వాటర్ వలన మంచి సంపద తగ్గిపోతుంది అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఏదో ఒక రోజు కాకుండా ప్రతిరోజు ప్రతి ఒక్కరు తీర ప్రాంతాన్ని ప్లాస్టిక్ కాలుష్యం బారిన పడకుండా అందరూ పరిశుభ్రంగా ఉంచుకుందాం అన్నారు మత్స్యకార సంక్షేమ సమితి కాకినాడ ఇన్చార్జిగా చోడిపల్లి సతీష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేసిన మత్స్యకార శాఖ వారికి పోలీసు శాఖ,వమున్సిపల్ కార్మిక సిబ్బందికి, తెలుగుదేశం, జనసేన, కూటమి కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. శనివారం ఈ కార్యక్రమంలో సముద్రలు తీర ప్రాంతంలో పాతుకుపోయి ఉన్నటువంటి ప్లాస్టిక్ వెలికి తీసి నాలుగు ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డుకి తరలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, యేరిపిల్లి రాము, కొయ్యా తాతారావు, మోస అప్పన్న, వాసిపల్లి రాజయ్య, సూరాడ దానయ్య, సూరాడ సత్యం,టి .సుమలత ( ప్రిన్సిపాల్ సిఫ్ట్ )ఎమ్ .లావణ్య (పిడిఎఫ్ తాళ్లరేవు ), వి .అనురాధ (ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ , ఫిషింగ్ హారబర్ ),ఆర్ . నూకరాజు (ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ )తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీ కళాశాలలో అంబరానంటిన ఫ్రెషర్స్ డే సంబరాలు





**తిరుపతి :సెప్టెంబర్ 21 (వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మంగళం రోడ్డులో ఉన్న ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఈ విద్యా సంవత్సరం నూతనంగా అడుగుపెట్టిన విద్యార్థినీ



విద్యార్థులకు ఫ్రెషర్స్ డే 2024 వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఇంజనీరింగ్ నిపుణులు ఆవశ్యకత భవిష్యత్తులో సాంకేతిక పురోగతి, అన్ని రంగాలలో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్న ఇంజినీరింగ్ విద్యనభ్యసించడానికి ఉత్సాహంగా, ఎన్నో ఆశలతో, ఆశయాలతో కళాశాలలో అడుగుపెట్టిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం ఎంతో ఘనంగా ఈ ఫ్రెషర్స్ డే ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి ప్రసంగిస్తూ ప్రపంచవ్యాప్తంగా నిపుణత కలిగిన ఇంజనీరింగ్ పట్టభద్రులకు ఉద్యోగ, వ్యాపార అవకాశాలు మెండుగా ఉన్నాయని, అకాడమిక్స్ తోపాటు స్కిల్ డెవెలప్ మెంట్ కోసం కూడా విద్యార్థులు అంకితభావంతో కృషి చేయాలని తెలిపారు. అందుకుగాను కళాశాల యాజమాన్యం పలు శిక్షణా కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి కార్యశాలలు, హ్యాక్తాన్ వంటి విన్నూత కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఎన్ ఐ ఆర్ ఎఫ్ నేషనల్ ర్యాంకింగ్ లో కాలేజీ 201–300 మధ్యలో ర్యాంకు రావడం చాల గర్వంగా ఉందని కొనియాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అందరిని అలరించారు. కళాశాల చైర్మన్ ఏ .గంగిరెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్ అంబవరం, సెక్రటరీ ప్రదీప్ అంబవరం మాట్లాడుతూ రాబోయే కాలంలో కళాశాల మరిన్ని వసతులు, సౌకర్యాలను కల్పిస్తామని అలాగే ప్రాంగణ ఎంపికలు చేపట్టి అత్యధికంగా ఉద్యోగ అవకాశాలను పొందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ వేడుకలు వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా స్టూడెంట్స్ అఫైర్స్ కమిటీ డీన్ డాక్టర్ వి.మధురిమ వ్యవహరించారు.

## జగన్ దిష్టిబొమ్మ దగ్ధం

**చల్లపల్లి: అవనిగడ్డ: సెప్టెంబర్ 21(వార్తాప్రభ ప్రతినిధి)**కలియుగ ప్రత్యక్ష దైవం తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదం అపవిత్రం కావటం పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అందుకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చల్లపల్లిలో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నేతలు మాజీ ముఖ్యమంత్రి జగన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.



## వరి ,మామిడి పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ



**చంద్రగిరి :సెప్టెంబర్ 21 (వార్తా ప్రభ ప్రతినిధి)** రైతులకు వ్యవసాయ పంటలలో ఉద్యానవన పంటలలో ఆచరించవలసిన మేలైన సాంకేతిక యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం జిల్లా వనరుల కేంద్రం వారి ఆధ్వర్యంలో శనివారం స్థానిక వ్యవసాయ కేంద్రం నందు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల వ్యవసాయ శాఖ అధికారి విజయ భాస్కర్ మాట్లాడుతూ రైతులందరూ ఎక్కువ డిమాండ్ మరియు అధిక ఆదాయం కలిగిన ప్రత్యేకమాయ పంటల గురించి, చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాలని కోరారు .తిరుపతి వ్యవసాయాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యవసాయ పంటలలో మేలైన సాంకేతిక వ్యవసాయ పద్ధతులను ఆచరించాలని తెలిపారు. అనంతరం డిఆర్సి అధికారి శశిధర్ రెడ్డి మాట్లాడుతూ సాంకేతిక వ్యవసాయం వల్ల అధిక ఆదాయాన్ని మంచి దిగుబడులు సాధించవచ్చు అని తెలిపారు .మండల ఉద్యాన అధికారి శైలజ మాట్లాడుతూ ఉద్యాన పంటలు ముఖ్యముగా మామిడిలో ఆచరించవలసిన మేలైన పద్ధతులు, కొమ్మ కత్తిరింపులు, లోతు దిక్కులు, ఎరువులు యాజమాన్యం గురించి పురుగుల మందులు యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. ఏపీఎంఐపి ఎం ఐ ఏ ఓ తులసి మాట్లాడుతూ డ్రిప్ స్లింకర్ కావాల్సిన రైతులు అందరూ రైతు సహకార కేంద్రం నందు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని రైతు సేవ కేంద్రాల సిబ్బంది రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం 100 రోజుల కార్యక్రమం

**-తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు**

**విస్సన్నపేట సెప్టెంబర్ 21 (వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక మండల



కేంద్రంలో ఇది మంచి ప్రభుత్వం 100 రోజుల కార్యక్రమంలో తిరువూరు శాసనసభ్యులు కొలిక పూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సమస్యలను ఆయన ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ చిట్టిబాబు ,ఎంపీడీవో ఎస్ వెంకటరమణ, ఎమ్మార్వో కే లక్ష్మీ కళ్యాణి, డిప్యూటీ తాసిల్దార్ మోతియా నాయక్, మండల టిడిపి అధ్యక్షుడు మట్ట వేణుగోపాలరావు, టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు (దాబా శ్రీను) ఈవో హరికృష్ణ పట్టణ పార్టీ అధ్యక్షులు మర్రి బోయిన వెంకటేశ్వరరావు అలియాస్ చిన్నోడు, ఏపీవో అనురాధ, తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్, ఎన్టీఆర్ జిల్లా టిడిపి మహిళా కార్యనిర్వాక కార్యదర్శి నాదెళ్ల నాగమణి ,మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు సంబారు నాగలక్ష్మి, ఆసుపత్రి డైరెక్టర్ మురుగుల ప్రసాద్, లలిత రామకృష్ణ, పల్లె పాంరాంబాబు, కొంగల శ్రీను, దాయక నారాయణ, ముత్తం శెట్టి వంశీ ,కాకర్ల అప్పారావు, వెంపటి వేమన ,నందమూరి మౌని రామ్, కే బద్రి కలగర టిడిపి కార్యదర్శి పగుట్ల రమేష్, ఇరిగేషన్ ఏఈ రాజు, విద్యుత్ శాఖ ఏ ఈ విజయభాస్కర్, మాజీ వార్డ్ మెంబర్ ముచ్వా లక్ష్మి కుమారి చిన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తల్లీబిడ్డల ఆరోగ్యానికి పౌష్టికాహారం కీలకం

- ఫార్మా డైరెక్టర్ ఆళ్ల లీలారాణి
- 200 మంది గర్భిణీలకు పోషక కిట్లు పంపిణీ
- మహిళలకు ఉచితంగా రక్త పరీక్షలు




**గాజువాక (విశాఖపట్నం): సెప్టెంబర్ 21 (వార్తా ప్రభ ప్రతినిధి)**తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉండాలంటే పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ల లీలారాణి అన్నారు.లీ ఫార్మా లిమిటెడ్ సంస్థ సీఎస్ఆర్ కార్యక్రమాల్లో భాగంగా, శనివారం నాడు ముంగివానివలస, తోనం గ్రామ పంచాయతీ, సాలూరులోని అంగన్వాడీ కేంద్రాల్లోని 200ల మందికి పైగా చంటిబిడ్డల తల్లులకు, గర్భిణీలకు అందజేశారు. ఈ కార్యక్రమానికి నాబార్డ్ డీడీఎం ఎస్. దినేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లీలారాణి మాట్లాడుతూ తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉండాలన్నదే తమ సంస్థ లక్ష్యమని తెలిపారు. పోషక కిట్లను అందించడంతో పాటు, మహిళలకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని వివరించారు. పోషకాహారం పట్ల అవగాహన సదస్సు నిర్వహించి, నిపుణులచే సూచనలను అందించామని తెలిపారు. దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ సహకారంతో, కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు పోషణ మాఘ్ 2024 సందర్భంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు లీలారాణి పేర్కొన్నారు.



# అందుబాటులోకి బహుళజాతి సంస్థల మద్యం

## ప్రస్తుతం విపణిలో మెక్ డోనాల్డ్స్ 1, ఇంపీరియలర్ బ్లూ









**అమరావతి సెప్టెంబర్ 21 (వార్తా ప్రభ ప్రతినిధి)**నాణ్యమైన మద్యం అందుబాటులోకి తీసుకు వస్తామన్న ప్రభుత్వ హామీ కార్యరూపం దాల్చుతోంది. బహుళజాతి సంస్థలకు చెందిన మద్యం బ్రాండ్లు ఇప్పుడు షాపులలో దర్శనం ఇస్తున్నాయి. గత ప్రభుత్వ హాయంలో మద్యం ప్రియులను అనారోగ్యం పాలు చేస్తూ విభిన్న లోకల్ బ్రాండ్లను వారిపై రుద్దారు. ఈ నేపథ్యంలో నూతన ఎక్సైజ్ పాలసీ విడుదల చేసిన ముఖ్యమంత్రి మల్టి నేషనల్ కంపెనీల బ్రాండ్లు అందు బాటులోకి తీసుకువస్తామన్నారు. ఆ క్రమంలో మద్యం కొనుగోలు దారుల నుండి విపరీతమైన డిమాండ్ ఉన్న మెక్ డోనాల్డ్స్ 1, ఇంపీరియలర్ బ్లూ బ్రాండ్లు ఆంధ్రప్రదేశ్ లో అందుబాటులోకి వచ్చాయి. ఇంపీరియల్ బ్లూ బ్రాండు మద్యం 60, 000 కేసులు ఇప్పటికే షాపులకు చేరగా, మెక్ డోనాల్డ్స్ 1 బ్రాండు 10,000 కేసుల క్వార్టర్ సీసాలు రాష్ట్రంలో విక్రయానికి సిద్దంగా ఉన్నాయి. మెక్ డోనాల్డ్స్ పరంగా రానున్న పదిరోజుల్లో లక్ష కేసులు ఆంధ్రప్రదేశ్ విపణికి చేరనున్నాయని అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. మరి కొద్ది రోజుల్లో దేశ వ్యాప్తంగా దొరికే అన్ని రకాల బ్రాండ్లు ఆంధ్రప్రదేశ్ లో కూడా విక్రయించేలా చర్యలు తీసుకుంటామన్నారు. యాంటిక్విటీ, రాయల్ ఛాలెంజ్, వాట్ 69, బ్లాక్ డాగ్, ఓడ్కా, జానీ వాకర్ రెడ్ లేబుల్, బ్లాక్ లేబుల్ రకాలు మద్యం షాపులలో సిద్దంగా ఉంటాయని మీనా పేర్కొన్నారు.

## 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 21: (వార్తా ప్రభ ప్రతినిధి)** బుడమేరు వరదల సందర్భంలో పారిశుధ్య పనుల్లో ప్రాణాలకు తెగించి పాల్గొన్న పారిశుధ్య కార్మికులకు 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య ఆధ్వర్యంలో ఉచితంగా నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. శనివారం సాయంత్రం బాలాజీ కాలనీలో జరిగిన కార్యక్రమంలో ఈ సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా కాలనీలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాధురి లావణ్య మాట్లాడుతూ బుడమేరు వరదల సమయంలో 45వ డివిజన్లో అనేక ప్రాంతాలు ముంపునకు గురయ్యాయని అయితే పారిశుధ్య కార్మికులు తమ ఆరోగ్యాలను సైతం ఫణంగా పెట్టి పారిశుధ్య పనులు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అందుకే కార్మికులకు తమ వంతు సహాయం చేయాలనే లక్ష్యంతో డివిజన్లోని 44 మంది పారిశుద్ధ్య



కార్మికులకు నిత్యవసర సరుకులు అందజేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మైలవరపు కృష్ణ మాట్లాడుతూ బుడమేరు వరదల్లో పారిశుద్ధ్య సిబ్బంది సేవలు ఎనలేనివని కొనియాడారు. పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు వెంకటయ్య, 45 డివిజన్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఏ వెంకటేశ్వరరావు, శానిటరీ మేస్త్రి కొండా రామిరెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## వంద రోజుల్లో అభివృద్ధి పథంలో నడిపిన ఘనత కూటమి ప్రభుత్వందే

బాధ్యతాయుతంగా ప్రజలు మెచ్చిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం.

కమీషన్ల కోసమే వైసీపీ నేతలు టీటీడీ లడ్డూ నాణ్యతలో రాజీపడ్డారు

రూ 1 కోటి 72 లక్షలతో అభివృద్ధి పనులకు భూమి పూజచేసినమంత్రి సవితమ్మ .



**పెనుగొండ,సెప్టెంబర్ 21 (వార్తా ప్రభ ప్రతినిధి)** వంద రోజుల కూటమి ప్రభుత్వం ఇటు రాష్ట్రాన్ని, పెనుకొండ నియోజకవర్గ అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత కూటమి ప్రభుత్వం కే దక్కుతుందని, మంత్రి సవితమ్మ అన్నారు శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండలంలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా గుడిపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయల నిధులతో సి సి రోడ్డు నిర్మాణంకు భూమి పూజ చేశారు .అనంతరం సోమందేపల్లి మండలం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కు 32లక్షల నిధులతో భూమి పూజ చేసిన మంత్రి సవితమ్మ గారు .అనంతరం గుడ్డం నాగేపల్లి నుండి సబ్ స్టేషన్ వరకు బీటీ రోడ్డు నిర్మాణంకై 1 కోటి 20 లక్షల రూపాయలతో భూమి పూజ చేసిన మంత్రి సవితమ్మ గారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ గారు మాట్లాడుతూ 100 రోజుల్లో పెనుకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నామని ఎన్నికల్లో ఇచ్చిన హామీల భాగంగా అభివృద్ధి పనులకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు.ఆర్థికంగా ఎన్నో సవాళ్లు, ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రజలందరికీ ప్రభుత్వ పథకాల లబ్దిని వేకూర్చడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని ప్రజలందరికీ న్యాయం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు వందరోజుల పండుగను ప్రజల మధ్య జరుపుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగానే మే నెలలో పెంచిన పెన్షన్ మొత్తాన్ని బకాయిలతో కలిపి మొదటి నెల ప్రతి ఇంటికి వెళ్లి 7వేల రూపాయల పెన్షన్ ను అందజేశామన్నారు. ఇది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. నిరుద్యోగ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మెగా డీఎస్సీ ద్వారా 16,437 మందికి పోస్టుల భర్తీకి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. పేద ప్రజల కడుపు నింపడానికి అన్న క్యా%శీ%టీన్లను పునరుద్ధరించామన్నారు పట్టాదారు పాసుపుస్తకాలు, సర్వే రాళ్లపై గత ప్రభుత్వ నాయకుల ఫోటోలను తొలగించి ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని మంత్రి సవితమ్మ వివరించారు. టీటీడీ లడ్డు లో జంతువుల కొవ్వు ఉపయోగించి, భక్తుల మనోభావాలు దెబ్బతీశారు పరమ పవిత్రమైన తిరుమలలో ఇంతటి ఘోర అపచారానికి పాల్పడిన నీచులపై కఠిన చర్యలు తీసుకుంటామని,ప్రజల మనోభావాలతో ఎవరూ చెలగాటం ఆడవద్దు. కూటమి ప్రభుత్వం వచ్చాక టీటీడీ లో ప్రక్షాళన చేస్తున్నామని,. ప్రజల మనోభావాలు గౌరవించకుండా ఆలయ పవిత్రత దెబ్బతీశారని మంత్రి సవితమ్మ తెలియ చేశారు. ఈ కార్యక్రమం తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# సంక్షోభంలోనూ సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వం

- మెగా డిఎస్సి ద్వారా ఉద్యోగ అవకాశాలు
- ప్రజల మధ్య ప్రభుత్వం 100 రోజుల పండుగ
- వందరోజుల పాలనలో ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తున్నారు
- రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి






**సంబేపల్లి, సెప్టెంబర్ 21 (వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఆర్థిక సంక్షోభంలోనూ ప్రజలందరికీ సంక్షేమాన్ని అందిస్తున్నామని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సంబేపల్లి మండలంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం - ప్రజా వేదిక కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రభుత్వం ఆర్థికంగా ఎన్నో సవాళ్లు, ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రజలందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధిని చేకూర్చడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని ప్రజలందరికీ న్యాయం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు నేడు వందరోజుల పండుగను ప్రజల మధ్య జరుపుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొన్న ప్రజలు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సుఖ సంతోషాలతో జీవనం గడుపుతున్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు కాకుండా సాధ్యం కానివి కూడా అమలు చేస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు.ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లలో భాగంగా పేద ప్రజలందరికీ గౌరవప్రదమైన జీవితాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో చెప్పిన మాట ప్రకారం పెన్షన్ మొత్తాన్ని పెంచి వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు మేలు కలుగజేస్తుందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని వివిధ కేటగిరీలకు చెందిన పెన్షన్లు వారి ఇంటి వద్దనే ప్రతినెల ఒకటో తేదీన 100% పంపిణీ చేయడం జరుగుతోందన్నారు.ఉదయం 5-30 గంటలకంతా పెన్షన్ పంపిణీ దారులు క్షేత్రస్థాయిలో ఉండి 6 గంటలకు పెన్షన్ మొత్తాన్ని లబ్ధిదారులకు ఇవ్వడంతో అవ్వ తాతల ముఖంలో చిరునవ్వు కనిపిస్తోందన్నారు. గతంలో వాలంటీర్లకు నెలకు 5000 జీతం ఇచ్చి వారిని ఎన్నికల ప్రచారానికి ఉపయోగించుకుని వారికి అన్యాయం చేయడం జరిగిందన్నారు.గతంలో ఉద్యోగాలు లేక ఎంతో మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులు ఉన్నాయని నేడు రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా 16,437 టీచర్ పోస్టులు పారదర్శకంగా భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను నివారించేందుకు చర్యలు చేపడుతుందన్నారు. ఇది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజలు ఎవరు ఆకలితో పస్తులు ఉండకూడదనే ముఖ్య ఉద్దేశంతో తిరిగి అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. దీంతో ప్రతి పేదవాడు నేడు మూడు పూటలా భోజనం చేసి సుఖ సంతోషాలతో జీవిస్తున్నారన్నారు.అన్న క్యాంటీన్ల ద్వారా రాష్ట్రంలో ఎక్కడ కూడా ఆకలి కేకలు అనేటివి ఉండవన్నారు.అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5కే ఉదయం ఇడ్లీ/పూరి/ఉప్మా/పొంగల్, చట్నీ, సాంబార్, లంచ్- డిన్నర్లో అన్నం, కూర, పప్పు, సాంబార్, పెరుగు, పచ్చడి ఇవ్వడం జరుగుతుందన్నారు. గత 100 సంవత్సరాలలో ఎప్పుడు రాని వరదలు వచ్చి విజయవాడలో ప్రజలు నీటమున ఇవ్వడం జరిగిందని దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 12 రోజులపాటు బస్సులోనే ఉండి వరద బాధితులకు భోజనం, నీళ్లు మాత్రలు వంటి అన్ని వసతులు ఏర్పాటు చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారన్నారు. రాష్ట్రంలో ఉన్న కోట్లాదిమంది రైతులు ఉరి వేసుకునే విధంగా తెచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దుచేసి రైతులను ఆదుకోవడం జరిగిందన్నారు.డ్వాక్రా మహిళల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసేందుకు వారికి ఐదు నుంచి పది లక్షల వరకు రుణాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలవరం డ్యాం నిర్మాణానికి కేంద్రం నుంచి 12,500 కోట్ల రూపాయల నిధులతో పూర్తి చేసేందుకు విశేష కృషి చేస్తున్నారన్నారు.పోలవరం డ్యాం పూర్తయితే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు పుష్కలంగా నీరు అందే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత 2014 సంవత్సరంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిని రాజధానిగా నిర్మిస్తే, గత ప్రభుత్వం మూడు రాజధానులు అంటూ అమరావతి నిర్మాణాన్ని తుంగలోకి తొక్కేసిందన్నారు. నేడు ముఖ్యమంత్రి వర్యులు 15 వేల కోట్ల రూపాయలతో అమరావతిని అద్భుతంగా నిర్మించేందుకు ముందుకు వెళుతున్నారు. గతంలో ప్రజలు నాసిరక మద్యం తాగి అనారోగ్యానికి గురి అయ్యే వారని నేడు మన ముఖ్యమంత్రి అక్టోబర్ 1వ తేదీ నుంచి నాణ్యమైన మద్యం విధానాన్ని అమలులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో రాష్ట్రం అభివృద్ధికి అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదేవిధంగా రాయచోటి నియోజకవర్గం కూడా తమ వంతు బాధ్యతగా రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు ఇందుకు ప్రజలందరూ సహకరించి ముందుకు రావాలన్నారు.అనంతరం మంత్రివర్యులు ఇది మంచి ప్రభుత్వం అనే కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రంగస్వామి, డిపిఓ ధనలక్ష్మి, హౌసింగ్ పీడీ శివయ్య, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యు.టి.ఎఫ్. కృష్ణా జిల్లా శాఖ వరద కుటుంబాలకు సహాయం



**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ క్రిష్ణా జిల్లా శాఖ వారు బాపులపాడు మండలం లోని ఆరుగొలను, ఓగిరాల, ఆర్.ఏ.పేట, రామన్నగూడెం, కాకులపాడు గ్రామాలకు చెందిన వరదభాధిత 40 కుటుంబాలకు నిత్య అవసర సరుకులు అందించారు. బాపులపాడు నూజివీడు రోడ్ లోని సీఐటీయూ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ఈ కార్యమానికి యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.వి ఉమామహేశ్వరరావు, కృష్ణా జిల్లాశాఖ గౌరవ అధ్యక్షులు నీలం ప్రభాకర్, జిల్లా కార్యదర్శి వెలమర్తి రవిబాబు,నిత్యా వసర సరుకులు పంపిణీ చేసినారు. రాష్ట్ర కార్యదర్శి కె. ఏ .ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ యు.టి.ఎఫ్.సామాజిక స్పృహ కలిగిన సంఘం అని ఉపాధ్యాయ సమస్య లపై పోరాటం తో పాటు ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ప్రజలకు తమవంతు సహకారం అందిస్తుందని, గతం లో గంజి కేంద్రాలు, కరోనా సమయం లో అనేక కార్యక్రమాలు చేసిందని చెప్పారు. జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీ నీలం ప్రభాకర్ చెపుతూ యు.టి.ఎఫ్. కృష్ణా జిల్లా శాఖ దాతల విరాళాలు 1లక్ష రూపాయలు తో వరద ప్రభావిత బాపులపాడు, మచిలీపట్నం, తోట్లవల్లూరు, అవనిగడ్డ మండలాలు లోని భాదితులకు నిత్యా అవసర సరుకులు అందిస్తన్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమం లో జిల్లా కార్యవర్గ సభ్యులు కలపాల తాతబాబు, మండల అధ్యక్షురాలు పి. జగతి, జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు దారపు రెడ్డి భాస్కరరావు, యుటిఎఫ్ నాయకులు ప్రసాద్, జి విజయకుమారి, చలపతి,నాగరాజు సీఐటీయూ నాయకులు నల్లి ఆంజనేయులు, భేత శ్రీనివాసరావు, సాంబాశివరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురజాడ జయంతి వేడుకలు



**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** బాపులపాడు జనవిజ్ఞాన వేదిక మండల ప్రధాన కార్యదర్శి దారపు రెడ్డి భాస్కర్ రావు ఆధ్వర్యంలో గురజాడ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ లోదర్ పాల్ గురజాడ అడుగుజాడల్లో నడవాలని ఆకాంక్షించారు తెలుగు ఉపాధ్యాయులు వి వెంకటేశ్వర దేవి మాట్లాడుతూ గురజాడ వెంకట అప్పారావు రచించిన కన్యాశుల్కం వలన సమాజంలో అనేక మార్పులు సంభవించాయని , సంఘసంస్కర్తగా, ప్రజల హృదయాల్లో గురజాడ ఎల్లప్పుడూ జీవించే ఉంటారని తెలిపారు. దివి పార్థసారథి మాట్లాడుతూ గురజాడ రచనలలో దేశమును ప్రేమించుమన్నా మంచి అన్నది పెంచుమన్నా అనే గేయం చాలా ప్రాముఖ్యత దేశమంటే మట్టికాదో దేశమంటే మనుషులే ఉత్తేజితలను చేశారు జనవిజ్ఞాన వేదిక కార్యదర్శి భాస్కర్ రావు మాట్లాడుతూ గురజాడ జీవిత విశేషాలను నేటి తరం విద్యార్థిని విద్యార్థులు తెలుసుకొని ఆచరించాలని ఆకాంక్షించారు.

# వంద రోజుల్లో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు

- ఇంటింటికి "ఇది మంచి ప్రభుత్వం" ప్రచారం చేసిన వీరంకి వీరాస్వామిన్



**నందిగామ,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రజాపాలన నడుస్తోందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వీరంకి వీరాస్వామిన్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని తక్కెళ్ళపాడు మునగచర్ల లింగలపాడు గ్రామాలలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్ (చిన్ని) శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశాల తో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని వీరస్వామిన్ చేపట్టారు. ఈ సందర్భంగా వీరస్వామిన్ అధికారులు ఇండియా కుటుంబీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి 100 రోజుల్లో జరిగిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల కరపత్రలను ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా వీరంకివీరా స్వామిన్ మాట్లాడుతూ మంచి ప్రభుత్వం అంటే ప్రజలు ప్రశాంతంగా జీవించడం అని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రతివర్గానికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. తొలి కొనియాడారు. ఈ కార్యక్రమంలో లింగాలపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఉమ్మినేని విక్రమ, వడ్లమూడి శ్రీనివాసరావు, తక్కెళ్ళపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు గరిమిడి సురేష్ బాబు, దామలూరి రామచంద్రరావు, గరిమిడి శ్రీనివాసరావు, మార్కపుడి సంగయ్య, గరిమిడి రమేష్, అప్పారావు, ప్రభాకర్ రావు మరియు కూటమి నాయకులు మరియు అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# లోచర్ల పరమేశ్వర్ కుటుంబానికి జనసైనికుల ఓదార్పు..



**కృత్తివెన్ను,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను ఇటీవల హైదరాబాద్ నుంచి మునిపేడ వస్తూ మచిలీపట్నం దగ్గర రోడ్డు ప్రమాదానికి గురి అయ్యి అసువులు బాసిన కృత్తివెన్ను సీనియర్ రిపోర్టార్ కడపాల నాగ ఈశ్వర్ మేనల్లుడు లోచర్ల పరమేశ్వర్ రావు కుటుంబ సభ్యులను జనసేన నాయకులు కలిసి పరామర్శించి, ధైర్యం చెప్పారు. పరమేశ్వర్ రావు చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర మత్స్యకార వికాస విభాగం కార్యదర్శి ఓడుగు ప్రభాస రాజు, కృత్తివెన్ను మండల జనసేన ప్రధాన కార్యదర్సులు వి వి ఎన్ నరేష్, కొప్పినిటీ కాజా వీర మణికంత, సంయుక్త కార్యదర్శి యిదా ప్రదీప్, శివమణి తదితరులు పాల్గొన్నారు....

# ప్రపంచ ప్రఖ్యాతి వహించిన పవిత్ర తిరుమల వెంకన్న స్వామి "లడ్డు ప్రసాదం" లో కల్తీనా...?

- అరాచకానికి తగిన శాస్తి జరిగి తీరుతుంది
- కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రోండి కృష్ణ



**మచిలీపట్నం,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** బందరు నియోజకవర్గ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈరోజు వారి సంఘ కార్యాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన అవకతవకలపై పత్రిక విలేకరుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు పల్లపాటి వెంకట్రావు (చిన్న బాబు) మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంలో కల్తీ జరగటం చాలా విచారకరమని దీనికి కారణం గత ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలు కావడం దురదృష్టకరమని అన్నారు. కృష్ణా జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రొండి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రసాదంలో కల్తీ చేసి నైవేద్యాలు సమర్పించడం చాలా దారుణమన్నారు. శ్రీవారి లడ్డును అప్రవితం చేసిన వైనం దేశాన్నే కదిలించిందన్నారు. స్వామి వారి భక్తుల నుంచి ప్రముఖుల వరకు అందరూ చెల్లించి పోవటమే కాక నాటి జగన్ ప్రభుత్వ నిర్వాకంపై భగ్గుమంటున్నారాన్నారు. ఇందులో కుట్ర, ద్రోహం, ఘోరమైన నేరం దాగి ఉన్నాయని ఆరోపించారు. దానికి అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, ఈవో ధర్మారెడ్డిలే బాధ్యులని వారిని తక్షణమే శిక్షించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కోట్లాదిమంది హిందువుల మనోభావాలను దెబ్బతీసిన వైసిపికి పుట్టగతులు ఉండవని రోండి కృష్ణ మండిపడ్డారు. ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిని ఆ దేవుడు తప్పక శిక్షిస్తాడని, వారికి పుట్టగతులు లేకుండా పోతాయని ఆయన పేర్కొన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో మచిలీపట్నం యాదవ ప్రముఖులు నాలి మాధవ, బచ్చుల బోస్, బోయిన సత్యనారాయణ, గౌరిపర్తి రామ్మోహన్, దేవన బోయిన వెంకటకృష్ణారావు, గంగుల నాంచారయ్య, బొమ్మన భోయిన వీరబాబు, డొక్కుసురేంద్ర, బచ్చుల హరీష్ బాబు, జొన్నలగడ్డ వెంకటేశ్వర రావు,జొన్నలగడ్డ అభిలాష్, బొర్రా బాలు తదితర యాదవ నాయకులు పాల్గొన్నారు.

# యల్.బి.ఆర్.సి.ఈ లో సైబర్ క్రైమ్ పై అవగాహనా సదస్సు





**మైలవరం,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మైలవరం పట్టణ పోలీస్ వారి సంయుక్త సహకారంతో సైబర్ క్రైమ్, యాంటీ ర్యాగింగ్ అనే అంశాలపై ఒక రోజు అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సదస్సు కు మైలవరం ఏ.సి.పి యస్.వై.ప్రసాదరావు, మైలవరం సి.ఐ.డి. చంద్ర శేఖర్, సైబర్ క్రైమ్ సి.ఐ పి.శ్రీను, సైబర్ క్రైమ్ ఎస్సై మారుతీ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏ.సి.పి యస్.వై.ప్రసాద రావు మాట్లాడుతూ యాంటీ ర్యాగింగ్ పై అవగాహన చాలా అవసరమని , ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో మెలగి మొదటి సంవత్సరం విద్యార్థుల తో చెడుగా ప్రవర్తించకుండా ర్యాగింగ్ కార్యక్రమాలకు దూరంగా ఉండాలన్నా రు.ర్యాగింగ్ వల్ల ఎదురయ్యే పరిణామా లు ,వివిధ సెక్షన్ ల యొక్క శిక్షలగురించి విద్యార్థులకు విపులంగా వివరించారు. సైబర్ క్రైమ్ సి.ఐ పి.శ్రీను మాట్లాడుతూ సైబర్ క్రైమ్ జీవితాలను చిత్తు చేస్తు న్నాయిని, వాటి వలన విద్యార్థులు తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు.అలాగే యువత ఆన్లైన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు.నేటి యువతరాన్ని దారి మళ్ళించి సోషల్ మీడియాలో ఆక్టివ్ గా ఉంటూ ఎటువంటి సెక్యూరిటీ లేని యాప్స్ ని మొబైల్ లో ఉపయోగిస్తూ ఆన్లైన్ మోసాలకు గురవుతున్నారనీ, తద్వారా ఆన్లైన్ మోసగాళ్లు మనల్ని బెదిరించి మన నుంచి డబ్బులు వసూళ్లు చేస్తున్నారని తెలిపారు. ఎక్కువగా యువత ఇంటర్నెట్, సోషల్ మీడియా లో ఫొటోస్ పెట్టడం వలన సైబర్ నేరగాళ్లు వాటిని ఉపయోగించు కొని వివిధ నేరాలను చేయడానికి పాలుపడుతున్నారని విద్యార్థులకు వివరించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా.కె అప్పా రావు మాట్లాడుతూ యువత ఆన్లైన్ బెట్టింగ్స్ కు దూరంగా ఉండాలని మరియు ఇంటర్నెట్ కి వినియోగచటం వలన అనేక అనర్థాలు జరుగుతాయని తెలిపారు.ఇలాంటి కార్యక్రమం ఇంజనీరింగ్ కళాశాలల్లో నిర్వహించడం వల్ల యన్. యస్ .యస్ వాలంటీర్లు గ్రామాలలో ప్రజలకు అలాగే విద్యార్థు లకు ఆన్లైన్ మోసాల వల్ల కలిగే అనర్థాలను వివరించి,మానవతా విలువలు, సంబంధాలకు ముఖ్య విలువలు ఇవ్వాలని సూచించారు. మొబైల్ కి బానిసలు కాకుండా ఉంటే మంచిదన్నారు.ఈ కార్యక్రమంలో మైలవరం ఎస్సై సుధాకర రావు, కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి, డీన్స్, విభాగాధిపతులు,యన్. యస్. యస్ ప్రోగ్రాం అధికారి డా.బి.శివహరి ప్రసాద్ ,వివిధ విభాగాల యన్.యస్.యస్ కో ఆర్డినేటర్లు, కళాశాల నుంచి సుమారు 700 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు హాజరు అయ్యారని ప్రిన్సిపాల్ తెలిపారు.

# విద్యాభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

- ఆదర్శనంగా నాళ్ళ రంగారావు సేవలు
- ప్రభుత్వ కాలేజీకి రూ.1.50 లక్షల వితరణ
- ప్రిన్సిపాల్ డా.సుశీలరావు



**తిరువూరు,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** విద్యాభివృద్ధి జరగాలంటే ప్రభుత్వంతోపాటు దాతలు కూడా సహకరిస్తేనే సాధ్యమవుతుందని తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సుశీలరావు పేర్కొన్నారు. దానగుణం తక్కువ మందికి ఉంటుందని అలా చేసిన వారు ఎంతో సంతోషంగా ఆరోగ్యంగా జీవిస్తారని ఆయన తెలిపారు .తిరువూరు పుర ప్రముఖులు, వ్యాపారవేత్త నాళ్ళ రంగారావు ఉదారంగా తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కావలసిన పుస్తకాలు, కుర్చీలు, రైన్ వాటర్ శుద్ధి చేసే యంత్రాన్ని, ప్రొజెక్టర్, ఇన్వర్టర్, బ్యాటరీ, మైకు, స్పీకర్లను బహుకరించారు. దాదాపు లక్షన్నర విలువైన ఈ పరికరాలను ఆయన అందించిన సందర్భంగా శనివారం నాడు కళాశాలలో నాల రంగారావు కి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం సుశీలరావు మాట్లాడుతూ ప్రభుత్వం విద్య కోసం ఎంతో వెచ్చిస్తోందని ప్రభుత్వంతోపాటు రంగారావు లాంటి వ్యక్తులు విద్య కోసం వారు వంతు ప్రయత్నం వారు చేస్తున్నారని కొనియాడారు. కళాశాలకు కావలసిన వివిధ రకాల పరికరాలతో పాటు లైబ్రరీలో విద్యార్థులకు కావలసిన పోటీ పరీక్షల పుస్తకాలను సైతం ఆయన అందివ్వడం ఆయన దానగుణానికి నిదర్శనంగా పేర్కొన్నారు .ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులు ఆర్థికంగా అంత స్థితిమంతులు కారని, వారికి కావలసిన సదుపాయాలను ప్రభుత్వం సమకూరుస్తుందని అయినప్పటికీ కొంతమంది దాతలు స్పందించి ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు ఉదారంగా చేయూతను ఇస్తున్నారని ఇది మంచి పరిణామం అని ప్రిన్సిపాల్ కొనియాడారు. సన్మాన గ్రహీత నాళ్ళ రంగారావు మాట్లాడుతూ కాలేజీకి కావాల్సిన వివిధ రకాల పరికరాలను అందివ్వటం ఆనందదాయకంగా ఉందని అన్నారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థులు వివిధ రకాల పోటీ పరీక్షలకు కావలసిన పుస్తకాలను సమకూర్చడం కూడా సంతోషంగా ఉందని రంగారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# బాబాయి వై వి సుబ్బారెడ్డి కి ఉరిబిగించిన జగన్ రెడ్డి

- కొత్త నాగేంద్ర కుమార్ (నాగబాబు)



**విజయవాడ,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** జగన్ రెడ్డి తిరుపతి ప్రసాదం పై సంచలన ప్రెస్ మీట్ అంటూ బులుగు మీడియా, కూలి మీడియా హోరెత్తించిన తర్వాత ప్రెస్ మీట్ లో జగన్ రెడ్డి మాటలు చూస్తుంటే అబద్ధానికి పుట్టిన బిడ్డలాగా కనబడ్డాడని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొత్తపల్లి నాగేంద్ర కుమార్(నాగబాబు) ఎద్దేవా చేశారు. శనివారం ఉదయం టిడిపి పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నిరంతరం అబద్ధాలను, అసత్యాలను పలికే జగన్ రెడ్డి నోట అంతకుమించి ఇంకేం వస్తాయని సమాజం అనుకున్న విధంగా ఉందన్నారు. ఆనాడు బాత్రూంలో బాబాయ్ హత్య నేరం తమ్ముడు అవినాష్ రెడ్డి కి ఉరిబిగించిన జగన్ రెడ్డి, తిరుపతి లడ్డు ప్రసాదం పాపం నుండి తప్పించుకోవడానికి మరో "బాబాయి వై వి సుబ్బారెడ్డి మెడకు ఉరిబిగించాడు" అన్నారు.నెయ్యి కొనుగోలు విషయంలో ప్రభుత్వానికి ఏం సంబంధం, అది పాలకమండలి తీసుకున్న నిర్ణయం మాత్రమేనని చెప్పడం ద్వారా ఈ తప్పు అంతా బాబాయి చేశాడని వై వి సుబ్బారెడ్డి గుండెల్లో గొడ్డలి దింపడమే కాకుండా, అనేకమంది కేంద్రమంత్రుల, ముఖ్యమంత్రుల ప్రతిపాదనలతో పాలక మండలి సభ్యులుగా నియమించానని చెప్పడం ద్వారా తన పాపం నుండి గట్టెక్కడానికి తను చేసిన తప్పును వారిపై కూడా రుద్దుతూ తప్పించుకోవాలని జగన్ రెడ్డి చూస్తున్నాడని,11 కేసులలో ముద్దాయిగా 12 సంవత్సరాల నుండి బెయిల్ పై తిరుగుతున్న ఆర్థిక ఉగ్రవాదికి ఇంతకు మించి మంచి ఆలోచనలు ఏం వస్తాయని తూర్పారబట్టారు. ఆనాడు పింక్ డైమండ్ చంద్రబాబు గారి ఇంట్లో ఉందని అబద్ధపు ప్రచారాలు చేసిన పీఠాధిపతులు కూడా, లడ్డు ప్రసాదం వ్యవహారంలో జగన్ రెడ్డిని తప్పుపడుతున్నారని, ఈ పరిణామాలు చూస్తుంటే "మరో బాత్రూంలో బాబాయ్" లాంటి ఘటన చూడవలసి వస్తుందేమోనని అనుమానం వ్యక్తం చేశారు. కమిషన్ల కోసం కక్కుర్తి పడి, తాను చేసిన తప్పుని తిరుపతి దేవస్థానం ప్రతిష్టను దిగజార్చిన జగన్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఏక వచన సంబోధనే కాకుండా, అబద్ధాలని ప్రచారం చేయడం కోసం నిన్నటి రికార్డేడ్ ప్రెస్ మీట్ని వాడుకున్నాడు అన్నారు. ప్రపంచంలో రెండవ అతిపెద్ద దేవాలయం, హైందవ భక్తుల దేవాలయమైన తిరుమలను కొలిచే భక్తుల మనోభావాలను కాలరాసిన జగన్ రెడ్డిని వెంకటేశ్వర స్వామి శిక్షిస్తాడని, ఏడుకొండలను రెండు కొండలు చేద్దామనుకున్న నాయకులను శేషాచలం అడవుల్లో కలియుగ దైవం ఏం చేశాడో గుర్తు చేసుకోవాలని, ఇప్పటికైనా చేసిన తప్పుకి దైవానికి, హైందవ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా బేబి భేరి సహస్ర యాదవ్ జన్మదిన వేడుక




**హైదరాబాద్,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** శేర్లింగంపల్లి గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ తన మనవరాలు బేబీ భేరి సహస్ర యాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిరంజీవి సహస్ర యాదవ్ కు తల్లిదండ్రులు బేరి శ్రీనివాస్ యాదవ్ మరియు బేరి సంధ్య యాదవులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ పుత్రికోత్సహం వ్యక్తపరిచారు. కుటుంబ సభ్యులందరూ బేబీ సహస్ర యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొని బేబీ సహస్ర యాదవ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ బేబీ సహస్ర యాదవ్ కు మూడవ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ సహస్ర యాదవ్ చక్కగా ఎదిగి అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని మంచితనంతో మంచి నడవడికతో అందరి మన్ననలను పొందాలని తన అనుకున్న లక్ష్యానికి చేరుకోవాలని తన ఆశయాలు నెరవేర్చుకోవాలని తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించాలని సాటి మనిషి పై అభిమానంతో ఉండాలని అన్నారు. వందేళ్లు దిగ్విజయంగా వర్ధిల్లాలని తన మనమరాలు బేబీ సహస్ర యాదవ్ పై అక్షింతలు జల్లి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అమ్మమ్మ లక్ష్మి, అనిత సాగర్, మరియు కాలనీ పెద్దలు మహిళా సోదరులు చిన్నారులు పాల్గొని సహస్ర యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్వచ్ఛత హీ సేవ నినాదంతో మైలవరం పట్టణంలో విద్యార్థులు ర్యాలీ

- ర్యాలీ ని ప్రారంభించిన గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఇల్ల రవి





**మైలవరం,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** భారత ప్రభుత్వ యువజన సర్వీసులు క్రీడలు శాఖ వారి ఆదేశాల మేరకు స్థానిక డా.లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ మరియు యూత్ రెడ్ క్రాస్ (YOUTH REDCROSS) సంయుక్తంగా ప్రధాన మంత్రి సూచనలతో స్వచ్ఛత హీ సేవ అనే నినాదంతో కళాశాల విద్యార్థినీ విద్యార్థులు మైలవరం పట్టణంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా.ఇల్ల రవి ర్యాలీ ని ప్రారంభించారు.ఈ సందర్భం గా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రత పాటించాలని తెలిపారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఉంటే ఆరోగ్యకరమైన సమాజా న్ని నిర్మించవచ్చని అన్నారు.దేశ అభివృద్ధికి ప్రజల ఆరోగ్యానికి అబినవ భావ సంబంధం ఉందనీ, ఈ ర్యాలీ ద్వారా ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.వి.ఫణి కుమార్ యూత్ రెడ్ క్రాస్ మేజర్ మన్నే స్వామి, వైస్ ప్రిన్సిపాల్ పి.రంగారావు,అధ్యాపకులు డా.కరిముల్లా, శ్రీనివాసరావు మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణంలో "ఇది మంచి ప్రభుత్వం"



**నందిగామ,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పరిపాలన మొదలుపెట్టి 100 రోజులు పూర్తయిన సందర్భంగా శనివారం పట్టణంలోని ఐదో వార్డులో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏజురు రాము కార్యదర్శి కాసర్ల లక్ష్మీనారాయణలు అవార్డు కౌన్సిలర్ ఏచూరి రత్నకుమారితో కలిసి "ఇది మంచి ప్రభుత్వం"కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏచూరి రాము వార్డులోని ప్రతి వ్యాపారస్తులను కలిసి ఈ వంద రోజుల్లో జరిగిన మంచిని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి పనులను వివరించారు.గత కొద్ది రోజుల కింద కురిసిన వర్షానికి ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యను నేరుగా తెలుసుకునీ ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా నా ప్రజలు ఆపదలో ఉన్నారని కలెక్టర్ కార్యాలయాన్ని తన కార్యాలయం చేసుకొని నిద్రాహారాలు మాని ఆ పనులను పర్యవేక్షించి ప్రజలకు ధైర్యాన్నిచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ మధుసూదన్ రావు, చల్లా అనిల్,దామాల రవి,తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంఘ సంస్కర్త గురజాడ అప్పారావు జన్మదిన వేడుక



**విజయవాడ,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** చిత్తరంజన్ గ్రేడ్ –II శాఖ గ్రంథాలయం సత్యనారాయణపురం నందు గురజాడ అప్పారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడమైనది. ముందుగా గ్రంథాలయ అధికారి పి.సంపత్ కుమార్ గురజాడ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడమైనది. గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్ పాఠకులను ఉద్దేశించి మాట్లాడుతూ మొదటిగా గురజాడ వారి జన్మదిన విశేషాలు వివరించడమైనది. గురజాడ వారు తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప సాహితీకారులలో ఒకరు, హేతువాది. 19వ శతాబ్దంలోను, 20 వ శతాబ్ది మొదటి దశకంలోనూ అయన చేసిన రచనలు ఈనాటికీ ప్రజల మన్ననలను పొందుతున్నాయని, అయన ప్రజలందరికీ అర్థమయ్యే వాడుక భాషలో రచనలు చేసారని, వారు రచించిన "కన్యాశుల్కం నాటకానికి" సాహితీ లోకంలో ఒక ప్రత్యేకమైన స్థానం ఉందని, "అభ్యుదయ కవితా పితామహుడు" అని బిరుదు పొందారని, తెలుగు సాహిత్యంలో వాడుక భాష ఒరవడికి కృషి చేసిన వారిలో ముఖ్యులని, ఆయనకి కవి శేఖరలి అనే బిరుదు కూడా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొనడమైనది.

# శ్రీనివాసుని ప్రసాదం కలుషిత దోషులను శిక్షించాలి



**విస్సన్నపేట,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆలయ మహా ప్రసాదం లడ్డు తయారీలో జంతు సంబంధిత కొవ్వు తదితరాలను నెయ్యి రూపంలో వాడారు అన్న వాస్తవాలను నిరూపించేందుకు సిబిఐ కి అప్పజెప్పాలని సూర్యుడు స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్గనైజర్ సర్వేశ్వరరావు కోరారు. వెంకటేశ్వర స్వామి విషయంలో అవకతవకలకు పాల్పడిన వారికి పుట్టగతులు ఉండవని వారిపై చట్ట ప్రకారం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అదే సమయంలో లడ్డు తయారీ సమయంలో సిసి ఫుటేజ్ లు మొత్తం ఆన్ లైన్ లో పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# నూజివీడును రాష్ట్రంలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా నిలబెడతా..

**● రాష్ట్ర సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారథి**

**● నూజివీడులో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పార్థసారథి**





**నూజివీడు,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** నూజివీడు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. నూజివీడులోని ఎం.ఆర్. అప్పారావు కాలనీలో త్రాగునీటి పైపులైన్ల నిర్మాణానికి శనివారం మంత్రి పార్థసారథి శంఖు స్థాపన చేశారు. ఎన్ .డి. ఏ . కూటమి వంద రోజుల పండుగ కార్యక్ర మంలో భాగంగా 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంపై ము ద్రించి న స్టిక్కర్ ను ప్రజల ఇళ్లకు వెళ్లి అంటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభు త్వం గత 100 రోజులల్లో చేపట్టిన అభివృద్ధి పనులను తెలి యజేసి, వారి సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పార్థసారథి మాట్లాడు తూ.. నూజివీడు నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద పాలేరు ను అవుతానని ఎన్ని కలకు ముందు మీకు ఇచ్చిన మాటకు ఇప్పటికీ కట్టుబడి ఉన్నానని, నూజివీడు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి, రాష్ట్రానికే మోడల్ నియోజకవర్గంగా నిలబెడతానన్నారు. నూజివీడు పట్టణం అంతా ఒకేవిధమైన డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటుచేస్తామన్నారు. ఈ మేరకు టెండర్లు పిలిచామని, నెలరోజుల్లోగా పనులు ప్రారంభిస్తామన్నారు. నూజివీడులో ఎం.ఆర్. అప్పారావు కాలనీ అతిపెద్ద కాలనీ అని, కాలనీ అభివృద్ధి కి అవసరమైన త్రాగునీరు, విద్యుత్, డ్రైనేజ్, వీధి దీపాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీలో త్రాగునీటి సమ స్యకు త్వరలోనే శాశ్వత పరిష్కార చర్యలు తీసుకుంటామన్నారు. ఎం. ఆర్. అప్పారావు కాలనీలోని 24 రోడ్లలో 10 రోడ్లలో పైపులైన్ల ఏర్పాటు కు మంజూరు చేయడం జరిగిందని, మిగిలిన రోడ్లలో కూడా పైపులైన్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. కాలనీ ప్రజలకు రవాణా సౌకర్యం కల్పిస్తామని, ఆర్.టి.సి. బస్ సర్వీస్ ఏర్పాటుచేస్తా మని, ప్రజలు వినియోగించుకోవాలన్నారు. కాలనీలో ఆసుపత్రి నిర్మాణ పనులు నెలలోగా పూర్తి చేసి వినియోగంలోనికి తీసుకురావాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా నూజివీడు పట్టణంలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి 25 వేల రూపాయల చెక్కు ను మంత్రి పార్థసారథి కి అందించారు. ఈ సందర్భంగా విపత్తు సమ యంలో మానవత్వంతో స్పందించి విరాళం అందజేసిన మహిళలను మంత్రి అభినందించారు.అనంతరం ఇటీవల వరదల కారణంగా గండిపడిన పెద్ద చెరువు గట్టు మరమ్మత్తు పనులను ప్రారంభించారు, వికాస్ కాలేజ్ పక్క రోడ్డు 14. 40 లక్షల రూపాయలతో నిర్మించ నున్న సిసి రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు.

# ఐ లవ్ గుడివాడ కార్యక్రమంతో ప్రజల ప్రేమను గెలుచుకున్న ఎమ్మెల్యే రాము..





**గుడివాడ,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** నారా చంద్రబాబు నాయుడు 4 వ సారి ముఖ్యమంత్రి అయి 100 రోజులు పూర్తయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి గురించి ప్రజలకు వివరిస్తూ.. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపుమే రకు స్థానిక 11వ వార్డులో సచివాలయం సిబ్బంది మరియు టిడిపి నాయకులు తో కలిసి ఇంటింటికి వెళ్లి వంద రోజుల పరిపాలన అన్న క్యాంటీన్, డీఎస్సీ మీద మొదటి సంతకం,ల్యాండ్ టైటిల్ లెఫ్ట్ రద్దు చేయడం,ఎన్టీఆర్ భరోసా పింఛన్ల 1000 పెంచడం వంటి ఎన్నో అభివృద్ధి సంక్షేమం గురించి వివరించారు. 11వ వార్డు టీడీపీ ఇంచార్జి సయ్యద్ జబిన్ మాట్లాడుతూ వెనిగండ్ల రాము ముందు చూపుతో ఐ లవ్ గుడివాడ అనే కార్యక్రమం చేపట్టి శానిటేషన్ మరియు డ్రైనేజీ వ్యవస్థ ను క్లీన్ nd గ్రీన్ నిర్వహించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు టీడీపీ నాయకులు నయం, అతీఫ్, ఖుదుస్, వేణు, భాష,మోబీన్, అస్మా, మెహరాజ్, ఇర్ఫాన్ సచివాలయం సిబ్బంది వెల్ఫేర్ ఆఫీసర్ నాగరాజ, vro జోస్న, ఇక్రమ్, నాగమణి, రుక్సానా బేగం, తదితరులు పాల్గొన్నారు.

**36వ వార్డులో.. :** కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు అయిన సందర్భంగా.. "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ల పిలుపుమేరకు 36వ వార్డులో సచివాలయం సిబ్బందితో కలిసి పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి వంద రోజుల పరిపాలన గురించి వార్డు ప్రజలకు తెలియజేశారు. ఈ క్రమంలో వార్డులో ప్రజలు చాలా ఆనందంగా రామరాజ్యం వచ్చింది అని హర్షం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో 36వ వార్డు సచివాలయం సిబ్బంది, 36వవార్డ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మచిలీపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ మెరుగుమాల బ్రహ్మయ్య, టిడిపి మాజీ సెక్రటరీ దాసరి సురేష్, ప్రసన్న వల్లి అడ్మిన్ సెక్రటరీ తో కలిసి గుడివాడ నాగవారప్పాడు 36వ వార్డు నందు పాల్గొన్నారు.

# ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐ కళాశాలల్లో నాలుగో విడత అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

**గుడివాడ,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐ కళా శాలలో మిగిలిన సీట్లను భర్తీ చేసేందుకు నాలుగో విడత అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కే.బి.ఆర్ గవర్నమెంట్ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ ఎల్. గౌరీ మణి గారు ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి, 8వ తరగతి పాసైన యువతి యువకులు అర్హులన్నారు. ఆన్లైన్ ద్వారా ఈనెల 26వ తేదీలోపు దరఖాస్తు చేసుకొన వలెను, సర్టిఫికెట్లు వెరిఫికేషన్ 27వ తేదీలోపు చేయించుకోవలెను, 28వ తేదీన గవర్న మెంట్ ఐటిఐ నందు మరియు 30వ తేదీన ప్రైవేట్ ఐటిఐ కాలేజీ ల నందు కౌన్సిలింగ్ జరుగును అని చెప్పారు. పూర్తి వివరాలకు 08674-295953, 8297574757 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# మానవతా గుడివాడ వారి ఆధ్వర్యంలో ఘనంగా గురజాడ అప్పారావు జయంతి..



**గుడివాడ,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** స్థానిక మానవతా ఆఫీస్ నందు శనివారం ఉదయం ప్రముఖ కవి రచయిత సంఘ సంస్కర్త కీర్తిశేషులు గురజాడ అప్పారావు గారి 162వ జయంతి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి కృష్ణా జిల్లాల అధ్యక్షురాలు దండమూడి జయలక్ష్మి మాట్లాడుతూ ఆయన చేసిన విశిష్ట రచన గురించి కవితలు గురించి దేశమంటే మట్టి కాదు దేశమంటే మనుషులు అని గేయ రచనలు చేసి వాడుక భాషలోనే రచనలు చేసి ఆయన సమకాలీకులతో తెలుగు భాష ఉద్యమానికి విశేష కృషి చేశారని కొనియాడారు. సంస్థ ఉపాధ్యక్షులు దండమిడి సీతారామస్వామి మాట్లాడుతూ బాల్య వివాహాలు రద్దు కోసం వితంతువుల పునర్వివాహం కోసం స్త్రీజాతి జనోదరణ కోసం అనేక ఉద్యమాలు చేశారని తెలుగు భాషకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయంగా ఈనాటికీ నిలిచిపోయిందని కీర్తించారు. సంస్థ చైర్మన్ వేణుగోపాల్ రావు, అధ్యక్షులు అన్నపరెడ్డి గోపిరెడ్డి, కోశాధికారి గంట చంద్రశేఖర్ సభ్యులు కోన రామారావు, పి రమణమ్మ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈనెల 22వ తేదీ (ఆదివారం) ఉదయం 11 గంటలకు ఉమ్మడి కృష్ణాజిల్లా కార్యవర్గ సమావేశం గుడివాడ లోని మానవతా సంస్థ ఆఫీస్ నందు జరుపబడునని, కావున గుడివాడ మానవత కార్యవర్గ సభ్యులు హాజరు కాగలరని కార్యదర్శి నందమూరి పద్మజ కోరారు.

# హైందవ భక్తుల మనోభావాలను కాలరాసిన జగన్‌ను దేవుడు తప్పకుండ శిక్షిస్తాడు

**● టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు**



**గుడివాడ,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** ప్రపంచంలో హైందవ భక్తుల రెండవ అతిపెద్ద దేవాలయమైన తిరుమలను కొలిచే భక్తుల మనోభావాలను కాలరా సిన జగన్‌రెడ్డిని వెంకటేశ్వరస్వామి శిక్షిస్తాడని టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు అన్నారు. శనివారం స్థానిక అర్యవైశ్య కళ్యాణ మండపం సమీపంలోని శ్రీకళ్యాణ వెంకటేశ్వరరావు స్వామి దేవస్థానం వద్ద పట్టణంలోని వేదపడితులు, బ్రహ్మణ సంఘల అధ్వర్యంలో తిరుపతి దేవస్థానంలో స్వామి వారి లడ్డు విషయంలో గత వైసిపి పాలకులు చేసిన మోసానికి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా దింట్యాల మాట్లాడుతూ ఏడుకొండలను రెండు కొండలు చేద్దామనుకున్న నాయకులను శేషాచలం అడవుల్లో కలియుగ దైవం ఏం చేశాడో గుర్తు చేసుకోవాలన్నారు. జగన్‌మోహనరెడ్డి ఇప్పటికైనా చేసిన తప్పుకి దైవానికి, హైందవ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిహోత్రం ఫణిగోపాల్, భారతుల రమణమూర్తి, లంక గిరిచంద్ర, సాతులూరి అనిల్‌కుమార్, చలమచర్ల మురళీకృష్ణమాచార్యులు, వేదాంతం విజయసారథి, వేదాంతం అప్పలాచారి, కొమండూరి చక్రవర్తి, కొమ్ము వెంకటేశ్వర్లు, ఉపద్రష్ట రామస్వామిశాస్త్రీ, బుర్ర సుబ్రహ్మణ్యం, వైవిఆర్ గోపాల్, వి.రమణారావు, కొంకేపూడి రమణారావు, మొక్కపాటి సూర్యం, తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితుల సహాయార్థం మంత్రికి విరాళాల వెల్లువ

**● మంత్రి పార్థసారథి పర్యటనలో పలువురు విరాళాల చెక్కులను అందించారు**





**నూజివీడు, సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** నూజివీడు లో శనివారం 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రికి పలువురు వరద బాధితుల సహాయానికి గాను ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు అందించారు. నూజివీడు పట్టణంలోని స్వయం సహాయక సంఘాల మహిళ లకు వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి 25 వేల రూపాయల చెక్కును మంత్రి పార్థసారథి కి అందించారు. నూజివీడు నియోజక వర్గంలోని ప్రైవేట్ పాఠశాలల తరపున ప్రైవేట్ టీచర్స్, స్టూడెంట్స్ 10 లక్షల 34 వేల 529 రూపాయల విరాళం చెక్కును మంత్రి కి అందజేశారు. ఈ సందర్భంగా విపత్తు సమయం లో మానవత్వంతో స్పందించి సామజిక బాధ్యతతో విరాళం అందజేసిన డ్వాక్రా సంఘాల సభ్యులను, ప్రైవేట్ పాఠశాలల టీచర్స్, స్టూడెంట్స్ ను మంత్రి అభినందించారు.

# ప్రపంచవ్యాప్త భక్తుల మనోభావాలను దెబ్బతీసిన జగన్

**● రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి అమ్మినేని జ్వాలా ప్రసాద్**



**నందిగామ,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** ప్రపంచంలోని శ్రీవారు భక్తులతో పాటు ముస్లింల మనోభావాలను సైతం వైయస్ జగన్ దెబ్బతీశారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి అమ్మినేని జ్వాలా అన్నారు.శనివారం నాడు పత్రికా ప్రకటనలో తెలుపుతూ లడ్డులో పంది కొవ్వు కలపడం వల్ల శ్రీవారి భక్తులే కాదు, ఎంతోమంది ముస్లిం సోదరుల మనోభావాలను కూడా వైయస్ జగన్ దెబ్బతీశారనీ అన్నారు. శ్రీవారి సతీమణులలో బీబీ నాంచారి ఒకరు ఉండడంతో కుల మతాలతీతంగా తిరుమలకి సర్వ మతస్తులు వస్తుంటారు. భారతదేశంలోనే కాకుండా విదేశాల నుండి భక్తులు వచ్చి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని, లడ్డూ ప్రసాదాన్ని స్వీకరిస్తుంటారని, అటువంటి పవిత్రమైన ప్రసాదంలో గత జగన్ రెడ్డి ప్రభుత్వం జంతువుల కొవ్వు నుండి తీసిన నూనెను కలపడం క్షమించరాని నేరం అన్నారు. గత జగన్ రెడ్డి పాలనలో కూడా భక్తుల నుండి అనేక ఫిర్యాదులు వచ్చాయని, కానీ అధికారులు జగన్ రెడ్డి చెప్పు చేతల్లో ఉండటం వల్ల పట్టించుకునే నాధుడు లేరన్నారు. జగన్ రెడ్డి కమిషన్ల కక్కుర్తి తిరుమల తిరుపతిని కూడా వదలలేదు అన్నారు.జగన్ రెడ్డికి హిందూ ధర్మం పట్ల గౌరవం లేదన్నారు. తాడేపల్లి కొంపలోనే తిరుపతి సెట్టింగ్ వేసుకున్న ఘనుడు జగన్ రెడ్డి అన్నారు. తిరుమల లోనే కాకుండా రాష్ట్రంలో ఉన్న దేవాలయాల్లో కూడా ఇటువంటి అపవిత్రమైన కార్యక్రమం జరిగిందన్న అనుమానాలు కూడా లేకపోలేదు అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ఎన్ డి డి పి అనే లేబొరేటరీ లో పరీక్షలు నిర్వహించి తప్పు జరిగినట్లు నిర్ధారణ అయింది అన్నారు.శ్రీ వెంకటేశ్వర స్వామి తో పెట్టుకున్న వాళ్లు ఏమైపోయారో ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకో జగన్ రెడ్డి, నీ పరిస్థితి కూడా అదే జరుగుతుంది జాగ్రత్త అని హెచ్చరించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయంపై దోషులు ఎంతటి వారైనా వదలరని, శిక్ష తప్పదు అన్నారు. వరదల్లో ముంపు ప్రాంత బాధితులకు స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు గారు 10 రోజులు అక్కడే ఉండి, ఇంటికి కూడా వెళ్లకుండా చక్కదిద్ది, ప్రాణనష్టం, ఆస్తి నష్టం ఎక్కువ జరగకుండా కాపాడడం జరిగిందన్నారు. జగన్ రెడ్డి అక్కసు తో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నాడని, ఇప్పటికే ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా 11 సీట్లకే పరిమితం చేశారని, ఇంకా రాష్ట్రంపై విషం కక్కితే వైసీపీ పార్టీ కనుమరుగయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

# రోటరీ యువజన ఉత్సవాలు - విద్యార్థిని విద్యార్థులకు పాటల పోటీలు



**గుడివాడ,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** రోటరీ యువజనోత్సవాలు.. నాల్గవ రోజు కార్యక్రమాలలో భాగంగా శనివారం వివిధ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పాటల పోటీలను పూర్ణ చంద్రరావు రోటరీ భవన్ నందు నిర్వహించారు. ఈ పాటల పోటీలకు 8 పాఠశాలల నుండి 120 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా, సబ్ జూనియర్స్ , జూనియర్స్ , సీనియర్స్ స్థాయిలో పాటల పోటీలు నిర్వహించగా, కాగా ఈ పోటీలకు స్వామిదాసు మాస్టారు, బంగారుబాబు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి కిరణ్ బాబు, కోశాధికారి నరహరిశెట్టి ప్రసాద్, పూర్వాధ్యక్షులు సుబ్రహ్మణ్యేశ్వరరావు, పొన్నూరు రామకృష్ణ, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, వల్లూరుపల్లి రామకృష్ణ, రెడ్డియ్య చౌదరి, బలుసు శంకరరావు, సభ్యులు మారుతీకుమార్, మాధవ కుమార్, శంకర్, యలమంచిలి నాగేశ్వరరావు, నర్రా మహేష్ , తుమ్మల శివాజీ కుటుంబరావు, జ్యోతీశ్వరరావు తదితర రోటరీ సభ్యులు మరియు విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు హాజరైనారు.

# అక్రమంగా నేల టపాసులు తయారు చేస్తున్న వారిపై బైండవోర్ కేసులు



**గుడివాడ,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** లక్ష రూపాయల నగదుకు 14 మందికి గాను 14 లక్షలకు బైండ్ ఓవర్ కేసులు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ చంటిబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గుడివాడ మండలంలోని బొమ్ములూరు గ్రామంలో చట్టా విరుదంగా నేల టాపాసులు తయారు చేసేందుకు సిద్దపడుతున్నట్లు తమకు సమాచరం రావడం జరిగిందన్నారు. పోలీసు ఉన్నతధికారుల అదేశాల మేరకు బొమ్ములూరులో నేల టాపాసులు తయారు చేసేందుకు సిద్దంగా 14 మందిని తమ సిబ్బందితో అరెస్టు చేసి మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ముందు హాజర పర్చగా 129 బిఎన్ఎస్ కింద బైండవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

# శభాష్......షేక్ అమీనాబీబి

**● వరద బాధితుల సహాయార్థం విరాళం గా రూ.59,241లు సేకరించి అమీనాబీబి ● విరాళంగా సేకరించిన మొత్తాన్ని వివేకానంద స్కూల్ యాజమాన్యానికి అందజేసిన విద్యార్థిని**



**మైలవరం,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** వరద బాధితుల సహాయార్థం స్థానిక వివేకానంద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థిని షేక్.అమీనాబీబి తన శక్తికి మించి విరాళాలను సేకరించి పాఠశాల యాజమా న్యం చేత శభాష్ అనిపించుకుంది.మైలవరం పట్ట ణంలో బండి రామారావు ఆధ్వర్యంలో నడుప బడుచున్న వివేకానంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు సెప్టెంబరు 1వ తేదీన సంభవించిన విజయవాడ వరదబాధితుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్ నిమిత్తం పాఠశాల విద్యార్థులు విరాళాలు సేక రిం చారు.వీరిలో 10 వ తరగతి విద్యార్థిని షేక్ భాషా కుమార్తె షేక్ అమీనాబీబి అత్యాధికంగా రూ.59,241 లు సేకరించి స్కూల్ యాజమాన్యానికి అందజేసింది. విరాళాల సేకరణలో ప్రతిభ కనబరిచిన అమీనాబీబి ని స్కూల్ ప్రిన్సిపాల్ యం. వి. శ్రీనివాసరావు,కరస్పాండెట్ పి.రాజారెడ్డి పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.

# విద్యాశాఖా మంత్రి పాఠశాల సందర్శన తీరు ఆదర్శనీయం...అభినందనీయం

**● ఎంఈఓ 1 అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం హర్షం**



**విజయవాడ,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ చిత్తూరు జిల్లాలో పర్యటించిన సందర్భంగా పాఠశాలలను సందర్శించిన తీరు ఎంతో స్పూర్తివంతంగా ఉందని మండల విద్యాశాఖాధికారులు 1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు సామల సింహాచలం శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. మంత్రి పూతలపట్టు మండలం లోని ఆకనంబట్టు జెడ్పీ ఉన్నత పాఠశాల ను ఆకస్మిక తనిఖీ చేసిన సందర్భంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తో ఎంతో గౌరవంగా మాట్లాడి, హెచ్ ఎం సీటు లో ఆమె ను కూర్చోబెట్టి, సామాన్య వ్యక్తి లా సమస్యలు అడిగి తెలుసుకున్న విధానం ఎంతో ఆదర్శనీయంగా ఉందని అన్నారు.అదేవిధంగా విద్యార్థినీ విద్యార్థులతో స్నేహ పూర్వకంగా సంభాషించడం, తరగతి గది లోకి వెళ్ళే టప్పుడు మంత్రి లోకేష్ పాద రక్షలు ధరించకపోవడం వంటి విషయాలు ఆచరించడం ఎంతైనా అభినంద నీయమని సామల సింహాచలం పేర్కొన్నారు.

# చేదుర్తిపాడు లో కౌలు రైతుల ఆందోళన




**గుడివాడ,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** బుడమేరు వరదలలో నష్టపోయిన రైతు, కౌలు రైతులను ఆదుకోవాలని, వరికి 25వెలు రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, పంట నష్టపరిహారాలు ఈ క్రాపింగ్ కౌలు రైతుల పేర్లతోనే నమోదు చేయాలని కోరుతూ నందివాడ మండలం చేదుర్తిపాడు గ్రామంలో శనివారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు మాట్లాడుతూ భూమి స్వభావంతో సంబంధం లేకుండా వేసిన ప్రతి పంటను ఈ క్రాప్ చేయాలని అందరికీ నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఈ పంటలన్నీ కొద్ది రోజుల్లో చేతికి రాబోతున్నాయి. ఆరు కాలం కష్టపడి, పెట్టుబడి పెట్టి, కుటుంబమంతా చెమటలు చిందించి పంటలు వేస్తే, వరదలు వచ్చి పంట మొత్తాన్ని ముంచేశాయి. భూమి స్వభావంతో సంబంధం లేకుండా వేసిన ప్రతి పంటను ఈ క్రాప్ చేసి, నష్టపరిహారాలు రాయాలి. ఆర్సి భూములనో, ఆన్లైన్లో ఎక్కలేదనో, ఇంకా ఇతర డాక్యుమెంట్స్ లేవని ఈ క్రాప్ చేయడంలోనూ, నష్టపరిహారాల రాయటంలోనూ చాలా లోపాలు జరుగుతున్నాయి. ఒకవైపు ముఖ్యమంత్రి, ప్రభుత్వ అధికారులు భూ యజమాని ఇష్టా ,ఇష్టాలతో సంబంధం లేకుండా ఈక్రాప్ చేస్తామని, పంట నష్ట పరిహారాలు కూడా కౌలు రైతులకే ఇస్తామని ఒకవైపు చెబుతున్నారు. కానీ, క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు భూ యజమాని ఇష్టాన్ని బట్టి ఈ క్రాప్ చేస్తున్నారు. పంట నష్ట పరిహారాలు రాస్తున్నారు. ఇది చాలా అన్యాయం అన్నారు. పెట్టుబడులు పెట్టి తీవ్రంగా నష్టపోయిన కౌలు రైతులకు కంటి తుడుపుగా ఇచ్చే కనీస నష్ట పరిహారాలు కూడా దక్కనీయకుండా చేయడం అన్యాయం. ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం కూడా ఏమాత్రం రైతుల నష్టాన్ని పూడ్చలేవు. కావున క్రాఫ్ ఇన్సూరెన్స్ ను ప్రభుత్వమే చెల్లించి, నష్టపోయిన రైతులకు ఇన్సూరెన్స్ వచ్చేటట్లు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఆర్ సి పి రెడ్డి ,చేదుర్తిపాడు గ్రామ సర్పంచ్ బొల్లం వేణు గోపాలరావు, కౌలు రైతులు సిహెచ్. గోపి, నరేష్, మహేష్, నాగరాజు, బోనం రవి, ఇంకా పలువురు పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డు అపవిత్రంపై భగ్గుమన్న కూటమి శ్రేణులు



**కోడూరు,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం అపవిత్రం కావటం పై కోడూరు మండల కూటమి నేతలు భగ్గు మంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తారు. శనివారం కోడూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన శ్రేణులు కోడూరు ప్రధాన సెంటర్లో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా హిందువుల మనోభావాలను కాలరాస్తూ లడ్డు అపవిత్రతకు కారకు లైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# గంగినేనిపాలెం జెడ్పి పాఠశాలలో గురజాడ కు జయంతి వేడుకలు



**జి.కొండూరు,సెప్టెంబరు 21 (వార్తాప్రభ) :** మండలంలోని గంగినేని పాలెం జెడ్పి పాఠశాలలో సంఘసంస్కర్త గురజాడ అప్పారావు163వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయు లు గురజాడ అప్పారావు చిత్ర పటానికి పూలమాలతో అంజలి ఘటించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు జి.వి. రామకృష్ణ మాట్లాడుతూ దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని ఎలుగెత్తి చాటిన ధన్యజీవి గురుజాడ అని అన్నారు.ఉపాధ్యాయ కార్యదర్శి డాక్టర్ నాగరాజు మాట్లాడు తూ మతములన్నియు మాసిపోవును జ్ఞానమొక్కటి నిలిచి వెలుగును అని వర్ణ భేదాన్ని మతసహనాన్ని చాటి బాలిక వివాహాలు కన్యాశుల్కాన్ని ఖండించిన సంఘసంస్కర్త నవ్య కవిత్వానికి వేగుచుక్క గురజాడ అప్పారావు అని కొనియాడారు. గురజాడ అప్పారావు రచనల గురించి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు ఇందిరా కమల కుమారి, సునీత రేఖ,వెంకటేశ్వరరావు, ఆర్ వి సాంబశివరావు,జాన్ బాషా విద్యార్థులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188